తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
# ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శనివారం-26- ఏప్రిల్ 2025 | సంపుటి : 2 | సంచిక : 336 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




# పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలపండి..

**ఉగ్రమూకలకు గట్టి జవాబు ఇవ్వండి.. మేమంతా మీ వెంటే ఉంటాం**
**ప్రధాని మోదీని ఉద్దేశించి సీఎం రేవంత్**

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

'మోదీజీ.. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేయండి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) ను భారత్‌లో కలపండి. 1967, 1971లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు నాటి ప్రధాని ఇందిరా గాంధీ దీటైన జవాబు ఇచ్చారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారు. ప్రధానిగా మీరు ఇప్పుడు తీసుకొనే ఎలాంటి నిర్ణయానికైనా మా సంపూర్ణ మద్దతు ఉంటుంది'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాదులు పర్యాటకులను హతమార్చడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని పీపుల్‌స్ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీకి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రమూకలకు గట్టి జవాబు ఇవ్వాలని

మిగతా 2లో..

## పాకిస్థానీయులను గుర్తించి.. పంపించేయండి

- అన్ని రాష్ట్రాల సీఎంలకు అమిత్ షా ఆదేశాలు
- 14 రకాల వీసాల రద్దు
- గడువులోగా దేశాన్ని వీడాలని పాకిస్థానీయులకు నిర్దేశం

**న్యూఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు):**

పాకిస్థానీ జాతీయులందరినీ గుర్తించి వారిని వెంటనే వారి స్వదేశానికి పంపించివేయాలని కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్రాలను కోరింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అందరు ముఖ్యమంత్రులతో మాట్లాడినట్లు శుక్రవారం అధికార వర్గాలు వెల్లడించాయి. జమ్ముకశ్మీరులోని పహల్గాంలో 26 మంది పర్యాటకులను బలిగొన్న ఉగ్రవాదుల పాశవిక దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఐదు అంచెల దౌత్యపరమైన ప్రతీకార చర్యలను చేపట్టిన భారత ప్రభుత్వం అందులో భాగంగా పాక్ జాతీయులకు చెందిన అన్ని రకాల వీసాలను రద్దు చేస్తున్నట్లు బుధవారం ప్రకటించింది.

మిగతా 2లో..





## ఉగ్రదాడిపై ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతిస్తాం : రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ(తెలంగాణ ముచ్చట్లు):**

భారతీయులంతా ఐక్యంగా ఉండటం చాలా అవసరమని, తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, ఈ దాడికి ప్రతిగా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని ఆయన స్పష్టంచేశారు.

ఇవాళ శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ.. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో, సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం ఉగ్రదాడి బాధితులను కలిసి మాట్లాడారు.


మిగతా 2లో..

## భారత్ సమ్మిట్ చారిత్రాత్మకమైనది

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న భారత్ సమ్మిట్ చారిత్మాకమైనదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలతో భారత్ సమ్మిట్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. భారత్ సమ్మిట్ లో గ్లోబల్ జస్టిస్ కోసం ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు.

మిగతా 2లో..





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం గెలుపు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ విజయం అందుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్‌కు 63 ఓట్లు రాగా.. బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావుకు కేవలం 25 ఓట్లు వచ్చాయి. దీంతో, ఎంఐఎం అభ్యర్థి 38 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలుపొందారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకున్న 25 ఓట్లు మాత్రమే పొందిన బీజేపీ అభ్యర్థికి వచ్చాయి. ఇక, ఎంఐఎంకి చెందిన 49, కాంగ్రెస్‌కి చెందిన 14 ఓట్లు కలిపి 63 ఓట్లు ఎంఐఎం అభ్యర్థికి వచ్చాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటింగ్‌పై బీజేపీ ఆశలు పెట్టుకున్నప్పటికీ ఎవరూ ఓటు వేయలేదు. దీంతో, ఓటమి ఎదురైంది.

మిగతా 2లో..





## ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌పై మంత్రి ఉత్తమ్ రియాక్షన్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పందించారు. రూ.లక్ష కోట్లతో నాసిరకం ప్రాజెక్ట్ నిర్మించారని.. కేవలం దోచుకోవడానికి మాత్రమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారంటూ ఆయన వ్యాఖ్యానించారు. బ్యారేజ్ ఎందుకూ పనికిరాదని ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ తేల్చిందని..

మిగతా 2లో..

## ఎన్నో లోపాలతో కాళేశ్వరం

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):**

కాళేశ్వరం భారీ ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో హైపవర్ కమిటీ నిర్ణయాలతో అనేక మార్పులు చేశారని ఎన్డీఎస్ఏ నివేదికలో పేర్కొంది. ఈ బ్యారేజీలను రెండేళ్లలోనే పూర్తిచేయాలన్న లక్ష్యం పెట్టుకోవడంపై ప్రత్యేకంగా ప్రస్తావించింది. "డిజైన్లకు అనుమతులు రాకుండానే వాటిని పూర్తి చేశారు. ప్రాజెక్టు డీపీఆర్ పరిశీలనకు సీడబ్ల్యూసీ, కేంద్ర సంస్థలకు పంపారు. సాంకేతిక ఆర్థిక అంశాలు పరిశీలనలో ఉండగానే బ్యారేజీల పనులు ప్రారంభించారు. పైగా 2016 అక్టోబరు 22న నిర్వహించిన హైపవర్ కమిటీ సమావేశంలో బ్యారేజీల డిజైన్లను కూడా మార్చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థానాలను డీపీఆర్‌లో పేర్కొన్న చోట నుంచి దిగువకు మార్చారు. నీటి నిల్వ సామర్థ్యాలను మొదట పేర్కొన్నదానికన్నా పెంచారు.




మిగతా 2లో..

## ఉగ్రవాది ఆసిఫ్ ఖాన్ ఇంటిని పేల్చేసిన భారత సైన్యం

**న్యూఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు):**

పుల్వామా జిల్లా త్రాల్‌లోని ఉగ్రవాది ఆసిఫ్ ఖాన్ ఇంటిని భారత సైన్యం పేల్చేసింది. పహల్గాం ఉగ్రదాడిలో ఆసిఫ్ ఖాన్ ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ తరుణంలోనే పుల్వామా జిల్లా త్రాల్‌లోని ఉగ్రవాది ఆసిఫ్ ఖాన్ ఇంటిని భారత సైన్యం పేల్చేసింది. పెహల్‌గామ్ మారణహోమంలో జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందిన థోకర్ కీలక నిందితులలో ఒకరు కాగా, ఆషిఫ్ షేక్ ఈ దాడి కుట్రలో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. బిజ్‌బెహరా, త్రాల్ ప్రాంతాల్లోనూ బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. లోకల్ ఉగ్రవాదుల నివాసాలపై దాడి చేస్తున్నాయి.



మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలపండి..

(మొదటి పేజీ తరువాయి)



ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.

**కఠినంగా వ్యవహరించాలి..**

'పహల్గాంలో భారతీయ పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉంది. ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం చేపట్టే ప్రతి చర్యకూ మద్దతు పలికేందుకు మేం సిద్ధంగా ఉన్నాం'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 140 కోట్ల మంది భారతీయులంతా ఏకమై తీవ్రవాదాన్ని అంతమొందించి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రధానిని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. 'ఉగ్రదాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుభూతి తెలుపుతున్నాం. ఆ కుటుంబాలకు అందరం అండగా నిలబడి మనోస్థైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నాం'అని రేవంత్ అన్నారు. ఇందిరాగాంధీ ఒక్క దెబ్బతో పాకిస్తాన్‌ను పాకిస్తాన్, బంగ్లాదేశ్ అని రెండు ముక్కలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని వాజ్ పేయ్ దుర్గామాతతో పోల్చారని పేర్కొన్నారు. 'మోదీజీ.. మీరు దుర్గామాత భక్తులు. ఇందిరను ఆదర్శంగా తీసుకొని ఉగ్రవాదులపై దాడులు నిర్వహించాలని కోరారు.

**కొవ్వొత్తుల ప్రదర్శన...**

పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మాజీ ఎంపీలు అజహరుద్దీన్, సల్మాన్ ఖుర్షీద్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కాలే యాదయ్య, రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు విజయశాంతి, సలహాదారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉగ్ర దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. భారత్ సమ్మిట్-2025 అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి హైదరాబాద్ విచ్చేసిన ప్రతినిధులు సైతం ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ జెండాలు పట్టుకొని భారత్ మాతాకి జై అంటూ ముందుకు సాగారు.

# పాకిస్థానీయులను గుర్తించి.. పంపించేయండి

(మొదటి పేజీ తరువాయి)



ఏప్రిల్ 27 నుంచి వీసాలు రద్దవుతాయని విస్పష్ట ప్రకటన చేసిన భారత్ మెడికల్ వీసాలకు మాత్రం అదనంగా 48 గంటల గడువు ఇచ్చింది.

**గడువులోగా దేశాన్ని వీడండి**

పాకిస్థానీ జాతీయులకు జారీచేసిన 14 రకాల వీసాలను భారత ప్రభుత్వం శుక్రవారం రద్దు చేసింది. వీటిలో వ్యాపారం, సమావేశాలు, పర్యాటక, యాత్రలు, వైద్యం తదితర అంశాలకు చెందినవి ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ జాతీయులకు వీసాలను రద్దు చేసినట్లు కేంద్ర హోం శాఖ ప్రకటించింది.

**పాక్‌కు చుక్క నీటినీ వెళ్లనీయం**

పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ నుంచి పాకిస్థాన్‌కు చుక్క నీటిని కూడా వెళ్లనీయమని కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తెలిపారు. ఉగ్రదాడి పరిణామాల నేపథ్యంలో హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడికి వ్యతిరేకంగా ప్రధాని మోదీ పలు ఆదేశాలను జారీ చేశారని, వాటిని సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ తీసుకున్న చారిత్రక నిర్ణయం పూర్తి సమర్థనీయమైనదని ఆయన అన్నారు. కాగా, సింధూ జలాలు పాకిస్థాన్‌లోకి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నాలను భారత్ మొదలు పెట్టినట్టు సమాచారం.



## ఉగ్రదాడిపై ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతిస్తాం : రాహుల్‌గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

సమాజాన్ని ముక్కలు చేయడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని అని రాహుల్‌గాంధీ అన్నారు.

భారతీయులంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కశ్మీర్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరమని, మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తాను లెఫ్టినెంట్ గవర్నర్‌తో, ముఖ్యమంత్రితో భేటీ అయ్యానని, దాడి గురించి వారు వివరించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారిద్దరికీ తాను హామీ ఇచ్చానని తెలిపారు.

## భారత్ సమ్మిట్ చారిత్రాత్మకమైనది

(మొదటి పేజీ తరువాయి)

హెచ్ఐసీసీ వేదికగా తొలిరోజు జరిగిన భారత్ సమ్మిట్ గురించి మల్లు భట్టి విక్రమార్క్ మీడియాతో మాట్లాడారు.

'గ్లోబల్ జస్టిస్ కోసం ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. సోషల్ జస్టిస్, శాంతి తదితర అంశాలపై సమ్మిట్ లో చర్చించారు. సామాజిక న్యాయం, అభివృద్ధిపై డెలిగేట్స్ తో చర్చించాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల విదేశీ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ న్యాయ్ కార్యక్రమం పట్ల డెలిగేట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడికి నిరసనలో విదేశీ ప్రతినిధులు పాల్గొంటామని అన్నారు. కశ్మీర్ ఉగ్రవాద దాడిపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.నెక్లెస్ రోడ్డులో జరిగే కొవ్వొత్తుల ర్యాలీలో విదేశీ ప్రతినిధులు పాల్గొంటారు' అని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# ఎన్నో లోపాలతో కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)



ప్రస్తుతం కట్టినచోటైనా భూ భౌతిక పరీక్షలు, ఇతర పరిశోధనలు చేశారా అంటే అదీ లేదు. కేంద్ర జల సంఘం సూచించిన (అనుమతించిన) వరద కన్నా సుందిళ్ల బ్యారేజి డిజైన్ సామర్థ్యాన్ని తక్కువ చేసి నిర్మించారు'' అంటూ ఎన్డీఎస్ఏ తన నివేదికలో స్పష్టం చేసింది.

**పరిశీలించకుండానే ధ్రువీకరణ**

''భారీ ప్రాజెక్టుల నిర్మాణాలకు మూడో పక్షం (థర్డ్ పార్టీ)తో ఆడిట్ చేయించాలన్న నిబంధన ఉండగా అది అమలు కాలేదు. నీటిపారుదలశాఖ, నిర్మాణ సంస్థ మినహా మరో పక్షంతో మదింపు చేయించి ఉంటే లోపాలను ఆదిలోనే పసిగట్టే వీలుండేది. నిర్మాణ సామగ్రి పరిమాణం.. నాణ్యత ప్రమాణాల మేరకు వినియోగిస్తున్నారా.. అవి మన్నుతాయా లేదా అనే పరీక్షలను థర్డ్ పార్టీతో చేయించలేదు. క్వాలిటీ కంట్రోల్ విభాగం చీఫ్ ఇంజినీర్ నేతృత్వంలో ఈ ప్రక్రియ జరగాల్సి ఉండగా అమలు చేయలేదు. నిర్మాణ ప్రారంభం నుంచి చివరి వరకు ఎలైన్‌మెంట్, కోరింగ్ చేసే సమయంలో లోపాలున్నాయా అని క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు పర్యవేక్షించాల్సి ఉంది. కానీ, పని ప్రాంతాలను పరిశీలించకుండానే ధ్రువీకరించినట్లు అవగతమవుతోంది.

ఆనకట్టల దిగువన టెయిల్ వాటర్ లేకనే..

బ్యారేజీల దిగువన టెయిల్ వాటర్ నిల్వ ఉండాలనేది విస్మరించారు. జలాశయంలో నీటి నిల్వను గేట్ల ద్వారా దిగువకు వదిలితే విడుదలయ్యే పీడనం, శక్తి దిగువ ప్రాంతంలో నిర్మాణాలను కదిలిస్తుందని అంచనా వేయకుండానే డిజైన్లు చేశారు. బ్యారేజీల నష్టాలకు ఇది ఒక కారణం. సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ లోపాలూ ఉన్నాయి. కన్‌స్ట్రక్షన్ విభాగం కూడా ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోలేదు. నిర్వహణకు సంబంధించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టకపోవడం కూడా లోపమే.


ర్యాఫ్ట్, పియర్స్, సీకెంట్ పైల్స్ తదితర నిర్మాణాల్లో కాంక్రీట్ క్యూబ్స్ వినియోగించాల్సి ఉంది. కాంక్రీట్ క్యూబ్స్ పరీక్షలు ఏడు రోజుల వద్ద, 28 రోజుల వద్ద పరీక్షించి ఫలితాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రమాణాల మేరకు ఇవి జరగలేదు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల సమయంలో చేయాల్సిన సిమెంట్, అగ్రిగేట్స్, వాటర్, మిక్సర్‌లకు సంబంధించి ప్రాథమికంగా పరీక్షలు జరగలేదు.

అన్నారం బ్యారేజీలో 35, 44, 28, 38 గేట్ల దిగువన పెద్ద ఎత్తున బుంగలు ఉన్నాయి. వాటిని గ్రౌటింగ్ చేసి పునరుద్ధరిస్తే భూగర్భంలో నీటి ఒత్తిడి పెరిగి ఇతర ప్రాంతాల్లో సీపేజీ వచ్చే అవకాశాలు లేకపోలేదు. సుందిళ్ల బ్యారేజీలోనూ 46, 52, 33, 50 గేట్ల సమీపంలో బుంగలు ఏర్పడ్డాయి. ఇతర గేట్ల సమీపంలోనూ బుంగలు ఏర్పడి ఉంటాయనే అనుమానాలున్నాయి. ఈ క్రమంలో ఈ రెండు బ్యారేజీలకూ పరీక్షలు చేయడం, మరోమారు డిజైన్లు రూపొందించడం అవసరం'' అని ఎన్డీఎస్ఏ సూచించింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

ఇక, హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మొత్తం 112 ఓట్లకుగాను పోలైన 88 ఓట్లు. స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు పోలింగ్ లో పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. బీజేపీ మాత్రం క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకునప్పటికీ అలాంటి ఏమీ జరగకపోవడంతో ఓటమిని చవిచూసింది. మరోవైపు, ఎన్నికల ఫలితాలపై బీజేపీ అభ్యర్థి గౌతమ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఓటు వేయకుండా అడ్డుకున్న బీఆర్ఎస్‌ను ఎలక్షన్ కమిషన్ ఎందుకు రద్దు చేయవద్దు అని నేను ప్రశ్నిస్తున్నాను. ఓట్లు వేయవద్దని అని చెప్తారు.. మరి మీరు ఏ విధంగా ఓట్లు అడుగుతారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు సహకరించింది. ఎంఐఎం చెప్పు చేతుల్లో కాంగ్రెస్ పని చేస్తుంది. ఈ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ ఒక్కటే అనేది అర్థమవుతుంది. హైదరాబాద్, తెలంగాణ ప్రజలు ఈ అంశాన్ని అర్థం చేసుకోవాలి. ఎన్నికల్లో సహకరించిన బీజేపీ నాయకత్వానికి, అందరికీ ధన్యవాదాలు. నాకు ఓటేసిన కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులకు కృతజ్ఞతలు. బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. వారు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్న వారిని ఓటింగ్‌కు రానివ్వకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. సంఖ్య పరంగా మేము ఓడినా.. నైతికంగా నేను గెలిచాను. ఎంఐఎంకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తొత్తులుగా మారాయి. ఎంఐఎంకు కాంగ్రెస్ డైరెక్ట్‌గా మద్దతు ఇస్తే.. బీఆర్ఎస్ ఓటింగ్‌కు రాకుండా దోహదపడింది అంటూ ఘాటు విమర్శలు చేశారు.



# ఎన్డీఎస్ఏ రిపోర్ట్‌పై మంత్రి ఉత్తమ్ రియాక్షన్

(మొదటి పేజీ తరువాయి)



వచ్చే కేబినెట్‌లో ఎన్డీఎస్ రిపోర్ట్‌పై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని.. చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు. ఎన్డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలి. మీరే డిజైన్ చేశారు..మీరే కట్టారు. అబద్ధాలతో బీఆర్ఎస్ బతకాలనుకుంటుంది. నిర్మాణం చేసిన వాళ్లు.. చేయించిన వాళ్లు రైతులకు ద్రోహం చేశారు.

బీఆర్ఎస్ రైతులకు క్షమాపణ చెప్పాలి. ఎన్డీఎస్ఏ రిపోర్ట్‌పై అధ్యయనం చేస్తాం. కాళేశ్వరం రైతుల కోసం కాదు.. జేబులు నింపుకునేందుకు కట్టారు'' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు.

బీఆర్ఎస్ రైతులకు క్షమాపణ చెప్పాలి. ఎన్డీఎస్ఏ రిపోర్ట్‌పై అధ్యయనం చేస్తాం. కాళేశ్వరం రైతుల కోసం కాదు.. జేబులు నింపుకునేందుకు కట్టారు'' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు.



# గంగమ్మ తల్లి గుడిలో విగ్రహ ప్రతిష్టాపన

**కార్యక్రమంలో తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లి బాబు యాదవ్**

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామంలో యాదవులంతా భైరవనిపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో రాజకీయాలు వర్గాల కతీతంగా నూతనంగా గంగమ్మ తల్లి గుడిని ఏర్పాటు చేసుకుని శుక్రవారం నాడు గంగమ్మ తల్లి,పోతురాజు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది..వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా అఖిల భారత యాదవ్ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్ లు పాల్గొన్నారు. గ్రామంలోని యాదవులు ఘన స్వాగతం పలికి గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పంటలు పుష్కలంగా పండాలని, సమృద్ధిగా వానలు కురవాలని, ప్రజలందరికీ అవసరమైనప్పటికీ అనాదిగా కురుమ యాదవులు మాత్రమే గంగమ్మ తల్లికి, పోతురాజుకు బోనాలతో మొక్కులు తీర్చుకొని సేవిస్తుంటారని, ప్రతి గ్రామంలో ఈ సాంప్రదాయం కలిగి ఉండటం చాలా గర్వకారణం అని పేర్కొన్నారు. వనభోజనాల సాంప్రదాయం కూడా శ్రీకృష్ణ పరమాత్మ కాలము నుండి కొనసాగటం చాలా గొప్ప సాంప్రదాయమని తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో ఇంటిలోనుండి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా గుడి వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించారు. గ్రామం అంతా పండుగ వాతావరణంతో జాతరను తలపించింది . విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ప్రతిష్ట చేయడం జరిగింది. పూజారులు జొన్నభట్ల ప్రసాద్ శాస్త్రి నాగయ్య శాస్త్రి ఆధ్వర్యంలో యంత్ర స్థాపన, కళ్యాణం, విగ్రహ ప్రతిష్ట, దృష్టి కుంభం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం కార్యక్రమాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన శ్రీనివాస్, మల్లె బోయిన ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య, కనక బండి కనకరాజు బుర్ర వెంకన్న, బాలిన చిన్న నారాయణ కనక బండి రమేష్, నూక చిన్న నాగయ్య బొల్లం సత్యనారాయణ, కనక బండి సత్యనారాయణ నూక సీతారాములు, కవిత, బొల్లం రామారావు నూక వెంకటేశ్వరరావు, బుర్రనాగభూషణం, బాలిన కోటయ్య శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొర్లకుంట నాగేశ్వరరావు, గోళ్ళ శ్రీనివాసరావు మరికంటి రమేష్ మరియు గ్రామస్తులు యాదవ బంధువులు మిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# నేలకొండపల్లి డిసిఎంఎస్ కేంద్రాన్ని, రైస్ మిల్లును సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

నేలకొండపల్లి మండలంలో గల జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) కేంద్రాన్ని, రాజేశ్వరపురంలోని అరుణచల రైస్ మిల్లును శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. దాన్యం, కొనుగోలు, ట్రాన్స్‌పోర్ట్, కాంటాలు, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. మిల్లర్లతో మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, మిల్లర్లకు, అధికారులకు సూచించారు. దాన్యం కొనుగోలు నుండి రైస్ మిల్లులకు తరలింపు వరకు కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి

# రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి..

ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి

భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన నోడల్ అధికారిణి



ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తు దారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు.

పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక అయిన నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులో భాగంగా అధికారులు కొంగర, అమ్మగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తిరుమలాపురం తాండ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 31, కొంగర గ్రామంలో 23, అమ్మగూడెం గ్రామ రెవెన్యూ సదస్సులో 68 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఆర్ఐలు రవి, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలకు

# వేసవి సెలవులు ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
- అదనపు కలెక్టర్ కు వినతి పత్రం
- నారాయణమ్మ, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

వనపర్తి తెలంగాణ ముచ్చట్లు:




వనపర్తి జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మర్రికుంట నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల కు అంగన్వాడీలు సిఐటియు నాయకుల బృందం వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన ధర్నా ప్రారంభమైంది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ.. అంగన్వాడీకేంద్ర లకి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేసవి సెలువులని ప్రకటించాలని, కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీ లక్కీ వేసవి సెలవులు రెండు మాసాలు ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ లక్కీ కర్ణాటక మాదిరిగానే వేసవి సెలవులు ఇవ్వాలని ఈ సందర్భంగా వారి డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినటువంటి కార్మికుల డిమాండ్స్ ని వెంటనే అమలు పరచాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కొడ్స్ ని రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరగబోతుందని ఈ సమ్మెలో అంగన్వాడీలు ఆదిత్య సంఖ్యలో పాల్గొని నాలుగు లేబర్ కోడ్ రద్దు అయ్యే వరకు పోరాటం చేయాలని వారు కార్మికులని కోరారు. అలాగే అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ మాట్లాడుతూ.. ఎండల తీవ్రత ఉండడం వల్ల 35 సంవత్సరాల పిల్లలు పిల్లలు అంగన్వాడి కేంద్రాలకు రలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు జ్యోతి, సుమతి, సంధ్య, రాజేశ్వరి సువర్ణ, నిర్మల, సరళ, నిర్మల, సిఐటియు నాయకులు మద్దిలేటి, నందిమాళ్ళ రాములు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గడ్డి కోపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ‘స్ఫూర్తి’ సేవలు ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం చెక్ అందిస్తున్న జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

విద్యారంగంలో ‘స్ఫూర్తి ఫౌండేషన్’ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటిలో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందగా, ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు. ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ కు బాధ్యతను అప్పగించారు.

విద్యాశాఖ సీఎంఓ సూచన మేరకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు సదరు విద్యార్థికి ఐఐటి చదువు పూర్తయ్యేంతవరకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకు వచ్చారు. దీంతో స్ఫూర్తి ఫౌండేషన్ అధికార ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ తరపున తొలివిడతగా రూ. 50 వేల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ చైర్మన్ శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని, సేవలను లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను ఇతర సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వపరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థికి సకాలంలో సాయం అందేలా కృషిచేసిన విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి అయిన జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎమ్ఓ) యలగందుల రాజశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, బైర్ల వెంకటేశ్వర్లు, శిరసాని ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

## భూ సమస్యల పరిష్కారం కోసం
# భూ భారతి చట్టం...

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్
ఏన్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తయారు చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మ వారి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి భూమి హక్కుల చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు కట్టబెట్టింది అని, వాటిని భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని, విఆర్ఓ వ్యవస్థ, అనుభవదారు కాలం మళ్ళీ వస్తుందని, భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు పరిగణలోకి తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. రైతాంగ భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని, హక్కుల రికార్డుల వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.

అంతకుముందు అదనపు కలెక్టర్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏ.డి. కరుణ శ్రీ, ప్యాక్స్ చైర్మన్ శెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఏన్కూరు మండల తహసీల్దార్ సి.హెచ్. శేషగిరి రావు, ఎంపీడీఓ రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహా రావు, ఎంపీఓ జీవీఎస్. నారాయణ, పంచాయతీ సెక్రటరీలు, ఏ.ఈ .ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:** తల్లాడ మండలంలో మల్సూర్ తండా రైతులు గత నెల రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సరైన సమాధానం చెప్పకుండా తాత్సారం చేసిన ఫలితంగా తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో తల్లాడ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా. ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. సన్న రకాలు పండించాలని ప్రభుత్వం నిర్ణయం మేరకు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు చేయకుండా మిల్లర్లతో మాట్లాడుకోమని బాధ్యత లేని సమాధానం చెబుతున్నారు. మిల్లర్లు క్వింటా ధాన్యానికి 10 కేజీలు చొప్పున కటింగ్ ఇస్తే దించుకుంటామని చెప్పటం, ప్రభుత్వం తమ బాధ్యత నుండి తప్పుకున్నట్లు ఉందని అన్నారు. ఆరబోసిన ధాన్యానికి అకాల వర్షాలు ధాన్యం చెడిపోయే ప్రమాదం ఉందని టార్పాలిన్ పట్టాలు కొనుగోలు సెంటర్లో అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి రోడ్డు దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ ధర్నాను ఉద్దేశించి తాసిల్దార్ వెంటనే కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తామని రైతుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ దశరథ నాయక్ మాలోత్ హనుమ బానోతు సైదా బానోతు బాల మాలోత్ మాన్సింగ్ భూక్య పీకు భూక్య రవి భూక్య శీను తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చిన్నమందడి బిఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే మేఘారెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యే వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిరుపేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ పాలనపై నమ్మకం ఏర్పడిందని నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీతోనే లబ్ధి చేకూరుతుందని భావించి తాము బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరినట్లు వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో కొమ్ము నరసింహ, కె రమేష్, శివకుమార్, వీ మహేష్, కొమ్ము బాలరాజు, వి గోపాల్, కొమ్ము సురేష్, కొమ్ము రాజకుమార్, కొమ్ము ఆంజనేయులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మణిగిల్ల తిరుపతిరెడ్డి, చిన్నమందడి రవి తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమల ఏర్పాటుతో
# రైతులకు లాభసాటి ఆదాయం



◆ కె.వి ఎన్ రెడ్డి తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:** పాడి పరిశ్రమల ఏర్పాటుతో రైతులకు రోజువారి ఆదాయం వస్తుందని, రైతులకు లాభసాటిగా ఉంటుందని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కేవిఎన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో డిసిసిబి, ఎస్బిఐ, టి జి బి, యూనియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన పాడి పరిశ్రమ పై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాడి పరిశ్రమ అభివృద్ధి తో పాటు రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని, పాడి రైతుల ప్రయోజనమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతు సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకుందని ఆయన అన్నారు. బ్యాంక్ అధికారులు నిర్వహించిన పాడి పరిశ్రమ పై రైతులకు అవగాహన సదస్సులో వాటి నిర్వహణ, పాడి ఉత్పత్తుల మార్కెటింగ్ గురించి రైతులకు వివరించారు. పాలు మరియు ఇతర పాడి ఉత్పత్తులను మార్కెట్లో ఎలా విక్రయించాలి వాటినుండి లాభం ఎలా పొందాలి అనే అంశాల గురించి వివరించారు. పశువులపై బ్యాంకు రుణాల ఎలా పొందాలి అనే వాటి పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టి జి బి చీఫ్ మై కాంత్, ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రమేష్, ఎల్ డి ఎం అధికారి శివకుమార్, ఎస్బిఐ అధికారి రమేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీవిజినల్ మేనేజర్, డి సి బి కొత్తకోట ప్రదీప్ బ్యాంక్ అధికారులు, వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, గట్టు మన్నెం , గట్టు ధనుంజయ రైతులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి పిరికిపంద చర్య

శ్రీనివాస్ రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం పై, యాత్రికులపై ఇస్లామిక్ ఉగ్రదాడిని ఖండిస్తూ, అలాగే ఈ సంఘటనలో అసువులు బాసిన మృతులకు నివాళులర్పిస్తున్నానని పెద్దమందడి టిడిపి పార్టీ సీనియర్ నేత ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబాలకు న్యాయం జరగాలని, ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని,

ఇలాంటి సంఘటనల్లో భవిష్యత్తులో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జమ్ము కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో పహల్గామ్ ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం ఆడిగి మరి మరనాకాండ సృష్టించడం, పేర్లు అడిగి, ఖురాన్ సూక్తులు చెప్పించి, ముస్లిం కాదని నిర్ధారించుకొని మరి కాల్చడం హెయమన్నారు. ఉగ్రముక ల దాడి ఇదొక క్రూరమైన అమానీయమని, పర్యాటకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని అన్నారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు అన్నారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయక ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దమందడి మండల టిడిపి పార్టీ సీనియర్ నేత ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.



## భారత పర్యాటకులపై
# ఉగ్ర దాడి హేయమైన చర్య

- జిల్లా మైనారిటీ రైట్స్ ప్రొడక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం
- ఉగ్ర దాడులను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ముస్లింల నిరసన
- జుమ్మా ప్రత్యేక నమాజులో ముస్లింల నిరసన
- ఉగ్రదాడిలో గాయపడిన క్షతగాత్రులకు ప్రగడ సానుభూతి
- జిల్లా మైనారిటీ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం

**మెదక్ జిల్లా బ్యూరో టేక్మాల్ తెలంగాణ ముచ్చట్లు,** జమ్ము కాశ్మీర్ లోని పహల్గం సమీపంలో మొన్న జరిగిన దాడిని హేయమైనా చర్యని ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ జిల్లా ముస్లిం మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ ఏ సలీం అన్నారు. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ టేక్మాల్ మండల కేంద్రంలో ముస్లింలు శుక్రవారం ప్రత్యేక నమాజు సందర్భంగా మండల ముస్లిం మైనార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలను ధరించి ప్రార్థనలో పాల్గొని అనంతం ఉగ్రదాడిలో చనిపోయిన 27 మంది భారత పర్యాటకులకు సంతాపం తెలిపారు. అనంతరం హిందుస్థాన్ జిందాబాద్, పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రవాదులు భారత పర్యాటకులను 27 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఘటనను నిరసిస్తూ ముస్లిం సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని అన్ని మస్జిద్ లలో ముస్లింలు నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం మాట్లాడుతూ. మత ఉగ్ర సంస్థలకి భారత ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దాడులు చనిపోయిన గాయపడిన బాధితుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని కోరారు. భారత్ పై ఇలాంటి ఉగ్రదాడులు జరగకుండా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకున్న మైనార్టీ సోదరులందరూ మద్దతుగా నిలుస్తామన్నారు. అవసరమైతే దేశం కోసం మా ప్రాణాలను సైతం అర్పిస్తామని వారు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ మైనార్టీ నాయకులు, మౌలానా షహర్, యార్ ఖాన్, సయ్యద్ వసీం, జమీర్, నదీమ్, హౌస్ చిట్కి, సయ్యద్ రెహమాన్, ఆసిఫ్, దస్తగిర్, పటేల్, హోలీ, సయ్యద్ ఇమ్రాన్, జహీర్, షహీద్, చిన్న వసీం, రైహ్మత్, సల్మాన్, హాఫేజ్, నాజిం, షేక్ అహ్మద్, రెహమాన్, ఖాసిం పాల్గొన్నారు.

## చింతకాని ఆర్టిఐ ప్రెసిడెంట్‌గా కోటేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** చింతకాని ఆర్టిఐ ప్రెసిడెంట్ గా అనంత సాగర్ గ్రామానికి చెందిన వేల్పుల కోటేశ్వరరావు నియమించడం జరిగిందని ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ బసవ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.. జిల్లాస్థాయిలో సమావేశం నిర్వహించారు , ఈ సందర్భంగా కోటేశ్వరరావు చింతకాని మండల ఆర్టిఐ అధ్యక్షునిగా ఎక్కిగ్రివంగా ఎన్నుకోవడం నియమించడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మండల ఆర్టిఐ ప్రెసిడెంట్ గా నన్ను నియమించినందుకు రాష్ట్ర జిల్లా కమిటీలకు కృతజ్ఞత తెలిపారు.. శక్తి వంచన లేకుండా స మా చా ర హక్కు చట్టాన్ని ప్రజల విరివిగా తీసుకువెళ్లి దాన్ని ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పిస్తానని తెలిపారు... గ్రామస్తులు మరియు మండల ప్రజలు కోటేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు.

# అమెరికాలో కౌలురైతుల నిరాశ – భారతదేశం మాదిరిగానే

భారత దేశంలోను, అమెరికాలోను కౌలు రైతుల చట్టాలు, సమస్యలు, భూకామందుల దోపిడీ దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. అమెరికాలోని వ్యవసాయ కుటుంబాల మొత్తం జనాభా 2 శాతం మాత్రం ఉంటే, భారత దేశంలో 68% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న వ్యవసాయ వ్యత్యాసం ఇదే. ఉద్యమాలు లేదా వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యల ఫలితంగా పాలక ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కౌలుదారీ చట్టాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు కౌలుదారీ చట్టాలు చేశాయి. 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956లో చేసిన ఆంధ్రా కౌలుదారీ చట్టం, 2011లో అధీకృత కౌలుదారీ చట్టం, 2019లో వైసిపి ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదార్ల రక్షణ చట్టం మొదలైనవి రైతాంగ ఉద్యమాల ఫలితంగా వచ్చినవే. ఈ అన్ని చట్టాలలోనూ కౌలు ఒప్పందం ఉండాలని, సంస్థాగత రుణాలు, పంట నష్టపరిహారాలు పొందటానికి భూయజమాని అనుమతి ఉండాలని పేర్కొన్నాయి. ఆ విధంగా కౌలుదారీ చట్టాలు అలంకారప్రాయంగా మారాయి. అమెరికాలోనూ కౌలు చట్టాలు ఈ విధంగానే ఉన్నాయి. అమెరికా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 2017లో 90 కోట్ల ఎకరాల సాగు భూమి ఉంటే, 2024 నాటికి 87 కోట్ల, 60 లక్షలకు తగ్గిందని, తగ్గుదల 3 శాతమని ఎకనమిక్స్ రీసెర్చ్ సర్వీసు ద్వారా తెలియచేయబడిరది. 2017 వ్యవసాయ కమతాలు 20 లక్షల 40 వేలు ఉండగా, 2022 నాటికి 20 లక్షల 3 వేలకు తగ్గాయి. 2000 సంవత్సరంలో అమెరికాలో సగటు కమతం భూమి 442 ఎకరాలు కాగా, 2022 నాటికి 441 ఎకరాలకు పెరిగింది. అమెరికాలో 50 ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగిన చిన్నకమతాలు 6 లక్షల, 71 వేలు ఉన్నాయి. ఈ కమతాలు సంఖ్య తగ్గటం, మధ్యస్థ భూకమతాలు కూడా తగ్గటం వలన 2 వేల ఎకరాల కన్నా ఎక్కువ భూ విస్తీర్ణం కలిగిన కమతాలు పెరిగి సగటు కమతం భూ విస్తీర్ణం పెరిగింది. సంవత్సరానికి 3 లక్షల 50 వేల డాలర్ల కన్నా తక్కువ ఆదాయం వచ్చిన కమతాలను చిన్న కమతాలు అంటారు. ఇవి మొత్తం కమతాల్లో 86% గా (10 లక్షల 72 వేలు) ఉన్నాయి. సంవత్సరానికి 10 లక్షల డాలర్ల కన్నా ఎక్కువ ఆదాయం పొందే వాటిని పెద్ద కమతాలు అంటారు. మొత్తం కమతాల్లో ఇవి 4%గా ఉన్నాయి. వీటి మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో 48 శాతంగా ఉంది. అమెరికాలో వ్యవసాయ భూమి ఎక్కువ భాగం (సుమారు 60 లేక 70%) వ్యక్తిగత లేదా కుటుంబ కమతాలుగా ఉంది. 2014 లో ఒక సర్వే ప్రకారం 96% కమతాలు కుటుంబ యాజమాన్యంలో ఉన్నాయి. ఇవి 52 కోట్ల, 80 లక్షల ఎకరాలు కలిగి ఉన్నాయి.



అమెరికాలో కౌలు సేద్యం కీలక పాత్ర పోషిస్తున్నది. మొత్తం రైతుల్లో 28% అంటే 5 లక్షల, 70 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. సేద్యంలో, ఉత్పత్తిలో కౌలు రైతులు ముఖ్య భూమిక వహిస్తున్నారు. మొత్తం వ్యవసాయ భూమిలో 40 శాతం (35 కోట్ల, 30 లక్షల ఎకరాలు) కౌలు రైతులు సేద్యం చేస్తున్నారు. ఇందులో 80 శాతం ఎటువంటి వ్యవసాయం చేయని భూకామందుల భూములే ఉన్నాయి. భారత దేశంలో లాగానే అమెరికాలో కూడా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పంట రుణాలు కౌలు రైతులకు అందటం లేదు. కౌలు ఒప్పందం కూడా సంవత్సరం లేదా అంతకన్నా తక్కువగా ఉంది. చాలా కౌలు ఒప్పందాలు ముఖ్యంగా చిన్న రైతులు చేసుకునే ఒప్పందాలు భారత దేశంలో లాగానే నోటి మాటపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల చట్టపరమైన కౌలు గుర్తింపు ఉండదు. అమెరికా వ్యవసాయ శాఖ కార్యక్రమాల్లో (సబ్సిడీలు, రుణాలు) దరఖాస్తు చేసుకునేందుకు కౌలు రైతులు ఫార్మర్ ఆపరేటింగ్ ప్లాన్ సమర్పించాలి. ఇందుకు కౌలు ఒప్పందం లేదా భూమి యజమాని నుండి లిఖితపూర్వక అనుమతి అవసరం. ఫలితంగా చాలా మంది కౌలురైతులు సబ్సిడీలు, రుణాలు పొందలేకపోతున్నారు. 2022లో అమెరికా ప్రభుత్వం రైతులకు 15.6 బిలియన్ డాలర్ల సబ్సిడీలను ప్రకటించింది. 1995 నుండి 2021 వరకు 478 బిలియన్ డాలర్ల సబ్సిడీలు పంపిణీ చేయబడ్డాయి. ఇడబ్లుజి (ఎన్విరాన్‌మెంట్ వర్కింగ్ గ్రూపు) నివేదిక ప్రకారం అందులో పైస్థాయిలో ఉన్న (పెద్ద, ధనిక కమతాలు) భూ యజమానులే 79% (సుమారు 377 బిలియన్ డాలర్లు) సబ్సిడీల రూపంలో పొందారు. అతి చిన్న కమతాలు కలిగిన 80% రైతులు కేవలం 9% సబ్సిడీలు మాత్రమే అందాయి.

కౌలు రైతులు సబ్సిడీలకు అర్హులైనా చాలా సందర్భాల్లో భూయజమానులే వాటిని పొందారు. సబ్సిడీలు పొందటానికి రైతు సంవత్సర ఆదాయం 9 లక్షల డాలర్ల కన్నా తక్కువ ఉండాలి. ఈ నిబంధన ప్రకారం చిన్న రైతులకే ఎక్కువగా సబ్సిడీలు అందాలి. లిఖితపూర్వక కౌలు ఒప్పందం లేకపోవటం, భూయజమాని అనుమతి పత్రం లేకపోవటంతో కౌలు రైతులు సబ్సిడీలకు దూరంగా ఉన్నారు. అమెరికాలో నేడు కౌలు రైతులు సంక్షోభంలో ఉన్నారు. కౌలు రైతులకు సొంత భూమి లేకపోవటం, భూమిని అధిక రేటుకు కౌలుకు తీసుకోవటం, పంట ఖర్చులు పెరగటం, పండిరచిన పంటలకు తగిన ధరలు లభించకపోవటం, వాతావరణ మార్పులు కౌలు సేద్యం పై ప్రతికూల ప్రభావం చూపటం, సబ్సిడీలు, రుణాలు అందకపోవటం, దేశంలో ఆర్థిక మాంద్యం ఎర్పడినప్పుడు కౌలు రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపటం కౌలు సేద్య సంక్షోభానికి కారణంగా ఉంది. ఫలితంగా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి.

అమెరికాలోని సెంట్రల్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రీవెన్సన్ (సిడిసి) ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం వ్యవసాయం, అటవీ, మత్స్యరంగాల్లో పని చేసే వారిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్ష మందిలో 36 గా ఉంది. ఇది సాధారణ జనాభా మరణాల రేటు (లక్షకు 14.4) కన్నా చాలా ఎక్కువగా ఉంది. 2020లో యూనివర్శిటీ ఆఫ్ ఐవోవా అధ్యయనం ప్రకారం రైతులలో వ్యవసాయ సంబంధిత వృత్తుల్లో ఉన్న వారిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్షకు 43.7గా ఉంది. కౌలు సేద్యపు సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, కౌలురైతుల ఆందోళన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాన్ని తయారు చేస్తున్నది. ఈ చట్టం ద్వారా కౌలు రైతులు, భూకామందులతో చేసుకునే ఒప్పందాల్లో సబ్సిడీలు, బీమా ప్రయోజనాలు పొందే హక్కును చేకూర్చేలా చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ చేసే సహాయాన్ని యజమానులు అడ్డుకోకుండా చేస్తుందని, నేరుగా కౌలురైతులు సహాయం పొందే అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇది ఎంతవరకు అమలు జరుగుతుంది అన్నదాని కోసం అమెరికా కౌలురైతులు ఎదురు చూడాల్సిందే. ఎందుకంటే అమెరికా ప్రభుత్వం పెద్ద భూ ఎస్టేట్ దారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడేది కావటమే. అందుకు భిన్నంగా వ్యవసాయ చట్టం ఉండదు. భూమిలేని కౌలురైతులకు అవసరం మేరకు భూపంపిణీ చేయాలి. సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, రుణాలు కౌలు రైతులకే ఎక్కువ అందాలి. పంటలకు తగిన ధరలు లభించాలి. లిఖితపూర్వక కౌలు ఒప్పందం జరగాలి. పెద్ద భూక్షేత్రాలపై భూపరిమితి విధించి మిగులు భూములు భూమిలేని కౌలురైతులకు పంపిణీ చేయాలి. ఇవి అమలు జరిగితేనే అమెరికాలో కౌలు రైతుల సమస్యలు పరిష్కరించబడతాయి. కౌలు సేద్యపు సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, కౌలురైతుల ఆందోళన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాన్ని తయారు చేస్తున్నది. ఈ చట్టం ద్వారా కౌలు రైతులు, భూకామందులతో చేసుకునే ఒప్పందాల్లో సబ్సిడీ లు, బీమా ప్రయోజనాలు పొందే హక్కును చేకూ ర్చేలా చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ చేసే సహా యాన్ని యజమానులు అడ్డుకోకుండా చేస్తుందని, నేరుగా కౌలురైతులు సహాయం పొందే అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబు తున్నారు. ఇది ఎంతవరకు అమలు జరుగుతుంది అన్నదాని కోసం అమెరికా కౌలురైతులు ఎదురు చూడాల్సిందే. ఎందుకంటే అమెరికా ప్రభుత్వం పెద్ద భూ ఎస్టేట్ దారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడేది కావటమే.

## అసలైన సంపద
# మేధో సంపత్తి




‘‘మానవాళి ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు ఒకే విధమైన పరిష్కారం అసాధ్యమని, ప్రతి సమస్య పరిష్కారంలో సృజనశీల ఆలోచనలు జోడిస్తే సరళ మార్గాలు ఆవిష్కరించబడి ఉత్తమ ఫలితాలు సుసాధ్యమని’’ ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ తెలపడం మేధావి వర్గం గుర్తు చేసుకోవాలి. ఈ దిశగా మేధో సంపత్తిని గుర్తించడం, ప్రోత్సహించడం, సంపత్తి హక్కులను కాపాడడం, సమాజోన్నతికి వినియోగించడం ఆయాదేశాల కనీస బాధ్యతగా తెలుసుకోవాలి. నేటి సృజనశీల ఆవిష్కరణలు రేపు పాతబడిపోతున్నాయి. శాస్త్రసాంకేతిక విప్లవం నిత్యనూతనంగా కొత్తపొంతలు తొక్కుతున్నది. నాడు ట్రాంకాల్ ద్వారా దూరప్రాంత ప్రజలతో మాట్లాడిన రోజుల నుంచి నేడు క్షణాల్లో స్మార్ట్‌ఫోన్‌లో వీడియో కాల్ ద్వారా చూస్తూ మాట్లాడుకునే డిజిటల్ కాలానికి వచ్చాం. రేపు ఏ ఆవిష్కరణ మన జీవనశైలినా ఏ విధంగా మార్చనుందో ఊహకు అందడం లేదు. ఇలా మానవ జీవనశైలిలో పెను మార్పులు రావడానికి మేధో సంపత్తి పునాదిగా నిలుస్తున్నది. మేధావుల సృజన, వినూత్న ఆవిష్కరణల దాహంతో పలు అత్యాధునిక శాస్త్రసాంకేతిక ఉపకరణాలు మనల్ని అబ్బురపరుస్తూ మన జీవనశైలిలో ఓ భాగం అవుతున్నాయి. వంటింటి నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు నిరంతరం కొనసాగుతున్నాయి. అత్యంత శక్తివంతమైన మేధో సంపత్తి (ఇంటలెక్చువల్ ప్రాపర్టీ) ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట 26 ఏప్రిల్ రోజున ‘‘ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం (వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ డే)’’ పాటించడం 26 ఏప్రిల్ 2000 నుంచి ప్రారంభమైంది. 2025 ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవ ఇతివృత్తంగా ‘‘మేధో సంపత్తి సంగీతం : ఐపి బీట్‌ను అనుభూతి చెందండి’’ అనబడే అంశాన్ని తీసుకున్నారు. పేటెంట్లు, కాపీరైట్స్, ట్రేడ్ సీక్రెట్స్, డిజైన్స్, సంగీత రంగంలో సృజనలు, భౌగోళిక సూచికలు లాంటివి మోధో సంపత్తి కిందికి వస్తాయి. సృజనశీల ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణలతో మేధావులు చేస్తున్న కృషి అనన్య సామాన్యం, అభినందనీయం. మేధో సంపత్తి పట్ల అవగాహన, ప్రోత్సాహం, మేధో హక్కుల పరిరక్షణ ప్రాధాన్యం, మేధో సంపత్తిని అక్రమంగా వాడుకునే అక్రమార్కులకు జైలు ఊచల రుచి చూపడం, మేధో హక్కుల విశ్లేషణలు, విస్తృత ప్రచారం, మేధో సంపత్తి సంబంధ చట్టాల అవగాహన, న్యాయపరమైన వివరాలు, ఆవిష్కరణలకు సరైన గుర్తింపు లాంటివి ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవ వేదికగా చర్చించబడతాయి. మేధో సంపత్తిలో ఓ ప్రధాన భాగంగా సాహిత్యం, సంగీతం, కళా సృజన, సినిమా, సింబల్స్, ఇమేజెస్, పేర్లు, వాణిజ్యపరమైన అంశాలు అనేకం వస్తాయి. మేధో సంపత్తి రక్షణ, విక్రయ బాధ్యతలు ఆవిష్కర్తకు మాత్రమే ఉంటాయి. మేధో సంపత్తి ఒక్కరిది లేదా సమూహానిది అయినప్పటికీ అందరికీ సమాన హక్కులు కల్పించబడతాయి. మేధో సంపత్తిని విక్రయించడం, లైసెన్స్ తీసుకోవడం, దానం చేయడం, వినిమయం చేయడం లాంటి సర్వాధికారాలు ఆవిష్కర్తలకు మాత్రమే ఉంటాయని తెలుసుకోవాలి. దేశాభివృద్ధి మేధో సంపత్తి మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. మేధో సంపత్తి హక్కులు అధికంగా యూఎస్, యూకె లాంటి దేశాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి మేధో సంపత్తి హక్కుల వల్ల సామాన్యులపై ఆర్థిక భారం పడడం, అమలులో జాప్యాలు జరగడం, వినియోగదారులపై పెను భారం పడడం జరుగుతుందని వాదనలు చేయలేదు వర్గాలు ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని వ్యతిరేకిస్తున్నారని కూడా తెలుసుకోవాలి. పర్యావరణ హితమైన మేధో సంపదలకు నేడు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడుతున్నది. వినూత్న ఆవిష్కరణలు మానవాళి జీవన విధానాలను సరళతరం చేస్తున్నాయి, సుఖసంతోషాలకు పునాదులు నిలుస్తున్నాయి. నేటి యువత స్టెమ్ (సైన్స్ టెక్నాలజీ ఇంగ్లీష్/ఇంజనీరింగ్ మ్యాథమ్యాటిక్స్) ఆధారంగా తమ పరిశోధనలతో విలువైన మేధో సంపత్తిని జనింపజేసి ఆచరణాత్మక మార్గాలను చూపుతూ ప్రపంచ మానవాళికి బహుమతులుగా అందజేయాలని కోరుకుందాం, మన భారతం కూడా ఐపి రంగంలో ముందంజలో ఉండాలని కోరుకుందాం.

# ఊహించని రీతిలో ఉగ్రవాదులకు శిక్ష



జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్‌లో టెర్రరిస్ట్‌ల దాడిలో 26 మం ది మరణించిన ఘటనపై ప్రధాని తీ వ్రఆగ్రహాన్ని, ఆవేశాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం ప్రతి టెర్రరిస్ట్ ను వేటాడి మరీ వా రినీ, వారికి మద్దతు ఇచ్చే వారిని వాళ్లు జ న్మలో ఊహించని విధంగా శిక్షించి తీరుతుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. భారతీయ ఐక్యతా స్ఫూర్తి ఎప్పటికీ విచ్ఛి న్నం కాబోదని స్పష్టం చేశారు. బీహార్ లో ని మధుబనిలో ఒక ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని ఆరంభంలోనే పహర్గామ్ లో ఉగ్రవాదుల దాడిలోమరణించిన వారికి నివాళులర్పించి అనంతరం ప్రసంగించారు. టెర్రరిస్ట్ చ ర్య దేశంలో ప్రజలందరినీ కలచివేసిందన్నారు. దేశం మొత్తం మృతుల కుటుంబాలకు అండదండగా ఉంటుందని, గా యపడినవారంతా కోలుకునేలా ప్రభు త్వం శాయశక్తులా కృషి చేస్తుందని మో దీ స్పష్టం చేశారు. ఎందరో ప్రాణాలు కో ల్పోయారు. వారిలో ఒకరి కొడుకు, మరొకరి సోదరుడు, మరో సోదరి తన భర్తను కోల్పోయింది. వారిలో వివిధ భాషలు మాట్లాడే వారు ఉన్నా వారంత భారతీయులే అంటూ ప్రధాని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. కార్గిల్ నుంచి కన్యాకుమారివరకూ ఉన్న ప్రజలు కన్నీటిపర్యంత అయ్యారు. టెర్రరిస్ట్ లపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఇది అమాయక పర్యాటకులపై దాడి కాదు. శతృవులు భారతదేశం ఆత్మ పై చేసిన దాడి ఇది అని అంటూ తీవ్ర ఆగ్రహంతో రగిలిపోయారు ప్రధాని. దాడిలో పాల్గొన్న టెర్రరిస్ట్ లు, దాడికి కుట్రపన్నిన వారు జన్మలో ఊహించలేని విధమైన శిక్ష ఎదుర్కొంటారని మోదీ అన్నారు. వారందరికీ బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇది 140 కోట్ల మంది ప్రజల సంకల్పం అదే%ా% ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇస్తున్నవారిని సమూలంగా నాశనంచేస్తుందని, ఉగ్రవాద చర్యలకు మద్దతు ఇస్తున్న పాకిస్తాన్ ను ఉద్దేశించి ప్రధాని అన్నారు.

## మహారాష్ట్రలో 32 శాతం పెరిగిన
# రైతుల ఆత్మహత్యలు



**ముంబయి :** మహారాష్ట్రలో మహాయుతి పాలన అక్కడి రైతులను తీవ్ర కష్టాల్లోకి నెడుతున్నది. మరత్వాడ ప్రాంతంలో అన్నదాతల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఏడాదిలో రైతుల సూసైడ్‌లు పెరిగాయి. జనవరి నుంచి మార్చి మధ్య ఇక్కడ 269 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. డివిజనల్ కమిషనర్ కార్యాలయ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం.. గతేడాది ఇదే కాలంలో 204 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ సమయంతో పోలిస్తే ఈ సారి రైతన్నల ఆత్మహత్యలు 32 శాతం పెరుగుదలను చూడటం ఆందోళనకరం. మరత్వాడలోని 8 జిల్లాల్లో.. బీడ్‌లో ఈ కేసులు అత్యధికంగా పెరిగాయి. 2025 మొదటి మూడు నెలల్లో ఈ జిల్లాలో 71 మంది రైతుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. 2024లో ఆ సంఖ్య 44గా ఉన్నది. ఛత్రపతి శంభాజీనగర్‌లో జనవరిమార్చి మధ్య కాలంలో 50 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. నాందేడ్‌లో ఈ సంఖ్య 37, పర్భానీలో 33, ధరాశివ్‌లో 31, లాతూర్‌లో 18, హింగోలిలో 16, జాల్నాలో 13 మంది రైతు ఆత్మహత్య కేసులు నమోదయ్యాయి. రైతుల ఆత్మహత్యల విషయంలో అక్కడి బిజెపి నేతృత్వంలోని మహాయుతి సర్కారుపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. లోక్‌సభ మాజీ ఎంపీ, రైతు బృందం షెట్కారి సంఘటన చీఫ్ రాజు శెట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, కానీ దానిని పాటించలేదని ఆయన అన్నారు. ఇది మోసపు చర్యగా అభివర్ణించారు. 2001 నుంచి మహారాష్ట్రలో 39,825 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఒక ప్రముఖ ఆంగ్ల వార్తా సంస్థ కథనం. వీటిలో 22,193 మంది రాష్ట్రంలోని వ్యవసాయ సంక్షోభం కారణంగానే ఈ కఠిన నిర్ణయాలు తీసుకున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

### ఏకపక్ష ధోరణులు, టారిఫ్‌లతో
# శాంతి సుస్థిరతలకు ముప్పు



ఏకపక్ష వాదం, టారిఫ్‌లు వంటి చర్యల వల్ల అంతర్జాతీయ శాంతి, సుస్థిరతలకూ ముప్పు పొంచి వుందని దేశాలు హెచ్చరించాయి. వీటి ప్రభావం అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై వుంటుందని, కానీ అది అక్కడికే పరిమితం కాదని పేర్కొన్నాయి. బుధవారం ఇక్కడ జరిగిన ఐక్యరాజ్య సమితి సమావేశంలో 80కి పైగా దేశాల ప్రతినిధులు దీనిపై ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ ఏకపక్ష వాణిజ్య చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు గ్లోబల్ సౌత్ పేర్కొంది. ఇలాంటి చర్యల వల్ల తీవ్రంగా దెబ్బతినేది వర్ధమాన దేశాలేనని పేర్కొంది. టారిఫ్‌లతో సహా ఇలా ఏకపక్ష వాణిజ్య చర్యలు పెరుగుతుండడమనేది కొత్త రకం 'ఆర్థిక, రాజకీయ బలవంతపు' చర్యలేనని ఐక్యరాజ్య సమితిలో వెనిజులా శాశ్వత ప్రతినిధి శామ్యూల్ మోంకాడా వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో టారిఫ్‌లు లక్షిత దేశాలపై అలాగే అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని, దీని పట్ల అత్యంత అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. క్యూబా ప్రతినిధి ఎర్నెస్టో గుజ్‌మన్ మాట్లాడుతూ, ఈ చర్యల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఈ వాణిజ్య యుద్ధాలు, టారిఫ్‌లనేవి అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్య సమితి నిబంధనావళిని తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయని విమర్శించారు. యూరప్ దేశాలు కూడా ఇదే రీతిలో ఆందోళనలు వ్యక్తం చేశాయి. టారిఫ్‌లను విస్తరించడం వల్ల అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థకు విఘాతం కలుగుతుందని హెచ్చరించాయి. గ్రీస్, డెన్మార్క్ దేశాల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో మాట్లాడారు. బహిరంగ అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ అనేది ఒక ఆర్థిక సాధనం లేదా నమూనానే కాదని, బహుళపక్షవాదం పట్ల మనందరి నిబద్ధత అని డెన్మార్క్ ప్రతినిధి వ్యాఖ్యానించారు. చైనా శాశ్వత ప్రతినిధి ఫూ కాంగ్ బుధవారం నాటి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఏకపక్ష ధోరణి పెరుగుతుండడం పట్ల హెచ్చరించారు. బెదిరింపు చర్యలు విశృంఖలంగా పెరుగుతున్నాయన్నారు. దీనివల్ల సుస్థిర అభివృద్ధి పునాది తుడిచిపెట్టుకుపోతుందని, ప్రపంచ శాంతి భద్రతలు ప్రమాదంలో పడతాయన్నారు.

# 'ముద్రాపోర్టు' హెరాయిన్‌కు ఎల్‌ఇటితో లింక్

**సుప్రీంకోర్టులో ఎన్ఐఎ వెల్లడి**

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఇతర బిజెపి పెద్దలకు అత్యంత సన్నిహితుడైన గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో గతంలో పట్టుబడిన డ్రగ్స్‌కు పాక్ కేంద్రంగా పనిచేస్తున్న నిషేధిత ఉగ్రవాద సంస్థ 'లష్కరే ఎ తోయిబా' (ఎల్‌ఇటి)కి సంబంధమున్నట్లున్న జాతీయ నిఘా సంస్థ (ఎన్ఐఎ) వెల్లడిరచింది. 2021 సెప్టెంబర్‌లో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ).. ముంద్రా పోర్టులో 2988 కిలోల హెరాయిన్ సరుకును స్వాధీనం చేసుకుంది. దీని ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎల్‌ఇటి ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులుగా సమకూర్చటానికి ఉపయోగించారని ఎన్ఐఎ సుప్రీంకోర్టుకు నివేదించింది. దీంతో దేశంలో గుట్టు చప్పుడు కాకుండా జరిగే మాదకద్రవ్యాల సరఫరా విషయంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నది. అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి ఎన్ఐఎ తరపున వాదనలు వినిపించారు. ఈ కేసులో కీలక నిందితుడు ఢల్లీకి చెందిన హర్‌ప్రీత్ సింగ్ తల్వార్ అలియాస్ కబీర్ తల్వార్ బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ తన వాదనలను న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, ఎన్.కె సింగ్‌లతో కూడిన ధర్మాసనం ముందు వినిపించారు. ఈ కేసులో కీలక సాక్షుల్లో ఒకరైన రిటైర్డ్ కస్టమ్స్ అధికారి అనుమానాస్పద స్థితిలో చనిపోయారని ఎఎస్‌జీ చెప్పారు. నిందితుడు తల్వార్ తరపున సీనియర్ న్యాయవాది సిఎ సుందరం వాదించారు. హెరాయిన్ స్మగ్లింగ్ ఆరోపణలతో ఆయనకు సంబంధం ఉన్నదని చెప్పటానికి ఎలాంటి ఆధారాలూ లేవని ధర్మాసనానికి వివరించారు. ఇరువైపులా వాదనాలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం.. తన తీర్పును రిజర్వ్ చేసింది.



# టెర్రర్ క్యాంప్‌లను ఏరివేయండి

**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడులు జరగడానికి భద్రతా వైఫల్యాలే ప్రధాన కారణం అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంగీకరించారు. దాడుల విషయంలో భద్రతా బలగాలు నిర్లిప్తత , ఇంటలిజెన్స్ వర్గాల పర్యవేక్షణా లోపాలు ఉన్నాయనే వాదనల నేపథ్యంలోనే గురువారం ఇక్కడ అఖిల పక్ష భేటీ జరిగింది. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి టెర్రర్ క్యాంప్‌లను ఏరివేయాలని సమావేశంలో పార్టీలకు అతీతంగా నేతలు అంతా పిలుపు నిచ్చారు. నిర్ణయాత్మక చర్యలు తప్పనిసరి, ఉదాసీనత పనికిరాదని వివరించారు. ప్రస్తుత పరిస్థితిని సమీక్షించుకునేందుకు, తదుపరి చర్యల ఖరారుకు అఖిల పక్ష సమావేశాన్నిరహస్యంగా నిర్వహించారు. లోపాలు జరిగినందునే ఇప్పుడు మనం అంతా కలిసి కూర్చుని పరిస్థితిని సమీక్షించుకుంటున్నామని , అంతా సవ్యంగా ఉంటే ఇక ఇటువంటి భేటీల అవసరం ఏముంటుందని విపక్షాలపై ఆయన సున్నితంగా విమర్శలకు దిగారు. ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా ఎప్పుడో ఒక్కసారి , ఏదో ఓ చోట అవాంఛనీయ ఘటనలు జరుగుతాయి. పహల్గామ్ తరహా దాడికి తావుండదని భావిస్తూ వచ్చి ఉంటామని, అదును చూసుకుని ఉగ్రవాదులు రెచ్చిపొయ్యారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వివరణ తరువాత ప్రతిపక్షాలు ప్రభుత్వానికి తామంతా తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితిని సమావేశానికి వచ్చిన వివిధ పార్టీల నేతలు అడిగి తెలుసుకున్నారు. ఉగ్రవాద చర్యలకు గట్టి జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ దిశలో తామంతా ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. ప్రతిపక్షాలన్ని కూడా పహల్గామ్ దాడులను ఖండిస్తున్నాయి. దాడులకు కారకులు అయిన వారిని గుర్తించడం, తెరెనుకున్న శక్తులను కనగొని చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు. చిరకాలంగా చితికిపోతున్న కశ్మీర్ పట్ల దేశం యావత్తూ ఆవేదన చెందుతోంది. ప్రత్యేకించి ఇక్కడ శాంతియుత వాతావరణం నెలకొనేలా చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ చర్యలకు తమ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ శుక్రవారం అనంత్‌నాగ్‌లో పర్యటిస్తారని పార్టీ అధ్యక్షులు ఖర్గే ఆ తరువాత మీడియాకు తెలిపారు. ఉగ్రవాదంపై తీవ్రస్థాయి పోరు తప్పదు. ఈ దిశలో దేశం అంతా కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉందని టిఎంసి ఎంపి సుదీప్ బందోపాధ్యాయ చెప్పారు.

## జర్నలిస్ట్‌పై బిజెపి కార్యకర్తల దాడి

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి విషయంలో వచ్చే పలు అనుమానాలు, ప్రశ్నలను బిజెపి నాయకులు, కార్యకర్తలు సహించలేకపోతున్నారు. ఈ విషయంలో ప్రశ్నలు సంధించిన జర్నలిస్టులపైనా కాషాయ మూకలు దాడికి దిగుతున్నారు. జమ్మూకాశ్మీర్‌లోని కథువా జిల్లాలో బిజెపి చేపట్టిన నిరసనలను కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించడంతో అక్కడి బిజెపి కార్యకర్తలు వారిపై దాడికి పాల్పడ్డారు. ఈ నిరసనల్లో బిజెపి శాసనసభ్యులు దేవిందర్ మాన్యాల్, రాజీవ్ జస్రోటియా, భరత్ భూషణ్ పాల్గొన్నారు. ముష్కరుల దాడికి దారి తీసిన భద్రతా లోపాల గురించి జర్నలిస్టు రాకేశ్ శర్మతో పాటు ఇతర జర్నలిస్టులు కూడా ప్రశ్నలు లేవనెత్తారు. ఇలా అడగటాన్ని జీర్ణించుకోలేని బిజెపి ఎమ్మెల్యేలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జర్నలిస్టులు వేర్పాటువాద భాషను మాట్లాడుతున్నారని బిజెపి నేత హిమాన్షు శర్మ ఆరోపించారు. దీనిపై జర్నలిస్టులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆగ్రహానికి గురైన బిజెపి కార్యకర్తలు రాకేశ్ శర్మపై దాడి చేశారు. ప్రస్తుతం ఈ దాడికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ దాడి నుంచి డిఎస్‌పి రవీందర్ సింగ్ తనను కాపాడారనీ, ఆ తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్చారని బాధితుడు రాకేశ్ శర్మ తెలిపారు.



## భారతీయ విద్యార్థులకు ఊరట..
## వీసాలు పునరుద్ధరించిన అమెరికా న్యాయస్థానం

**జార్జియా :** భారతీయులు సహా 133 మంది విదేశీ విద్యార్థుల వీసాలను తాత్కాలికంగా పునరుద్ధరిస్తూ జార్జియాలోని అమెరికా ఫెడరల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీరి సేవిస్ (స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) రికార్డులను పునరుద్ధరించాలని న్యాయమూర్తి ఆదేశించారు. వీసా పునరుద్ధరణలు పొందిన విద్యార్థులలో భారతీయులే అధిక సంఖ్యలో ఉన్నారు. విదేశీ విద్యార్థుల వీసాలను, సేవిస్ రికార్డులను అమెరికా విదేశాంగ శాఖ (డిఒఎస్), ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) రద్దు చేయడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. విద్యార్థులు చట్టాలను ఉల్లంఘించినందునే వారి వీసాలు రద్దు చేశామని అమెరికా చెబుతోంది. అయితే వీరిలో చాలా మందికి ఎలాంటి నేర చరిత్ర లేదు. న్యాయస్థానం ఇచ్చిన తాత్కాలిక ఆదేశాలు విద్యార్థులకు ఎంతో ఊరట ఇస్తున్నాయి. వీరి వీసాలు రద్దు చేయడం అన్యాయమని, తీవ్రత లేని కారణాలతో వీరిపై చర్యలు చేపట్టారని ఇమ్మిగ్రేషన్ న్యాయవాదులు తెలిపారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో 'క్యాచ్ అండ్ రివోక్' కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత వీసాల రద్దు మొదలైంది. విద్యార్థి వీసాలు ఉన్న వారిని కృత్రిమ మేధ సాయంతో తనిఖీలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం కింద 300కు పైగా వీసాలు రద్దు చేశామని రూబియో గతంలో ప్రకటించారు.

### గ్రామాల బాగుతోనే
# భారత్ వికాసం

**న్యూఢిల్లీ:** గ్రామాలను తీర్చిదిద్దితేనే భారతదేశం సమగ్ర రీతిలో అభివృద్ధి చెందుతుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. బీహార్‌లోని మధుబనిలో రూ 13,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా గురువారం ఆయన మాట్లాడారు. ఇదే క్రమంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కూడా కావడంతో ఈ రోజు ప్రత్యేకతను వివరించారు. బీహార్‌లో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సారధ్యపు ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సంపన్న బీహార్ సుసంపన్న భారత్‌కు దారితీస్తుంది. ప్రగతి ఫలాలు పేదలకు నేరుగా చేరేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని,ఈ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయం అన్నారు. పల్లెల ప్రగతితో, ఇక్కడి సాధికారికతతోనే భారతదేశ వికాసం సాధ్యమని , లేకపోతే లక్ష సాధన కష్టమని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ఆయన ప్రస్తావించారు. ఈ బీహార్ నేల నుంచే గాంధీ జీ అప్పట్లో తమ సత్యాగ్రహ మంత్రాన్ని బలోపేతం చేసుకున్నారు. ఈ విధంగా బీహార్‌కు ప్రత్యేకత ఉందన్నారు గ్రామాలు బలీయంగా ఉంటే దేశం జాతి పటిష్టం అవుతుందనేది గాంధీజి విశ్వసించిన సత్యం అని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు రైతులు వెన్నెముక వంటి వారు. జాతి ఆత్మ విశ్వాసంతో నిటారుగా నిలబడటానికి వ్యవసాయదార్లు, గ్రామీణ పేదల అంకిత భావం ఆయువుపట్టు అవుతుందని తెలిపారు. గ్రామీణ స్వరాజ్యమే పంచాయతీ రాజ్ అంతర్భాగం అని తెలిపారు. సామూహిక జనజీవనానికి పంచాయతీరాజ్ ప్రాతిపదిక అవుతుంది. ఈ పునాది ఉండాల్సిన స్థాయిలో బలీయంగా ఉండాల్సిందే. లేకపోతే యావత్తూ వ్యవస్థ బలహీనపడుతుందని అభిప్రాయపడ్డారు. సామాజిక విప్లవానికి పంచాయతీరాజ్ కీలక భూమిక పోషించిందని చెప్పారు. బీహార్ అన్ని రంగాలలో గణనీయ ప్రగతిని సాధిస్తోంది. ధర్భాంగలో ఎయిమ్స్ స్థాపన జరుగుతుందని, నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. మోడీ పర్యటన దశలోనే గురువార నాలుగు కొత్త రైళ్లకు పచ్చజెండా చూపారు. ఈ విధంగా రాష్ట్రంలో మరిన్ని గ్రామాలకు సరికొత్తగా రైలు మార్గాలు ఏర్పడుతాయి. బీహార్ అసెంబ్లీకి త్వరలోనే ఎన్నికలు జరుగుతాయి.

## గగన తలాన్ని మూసివేసిన పాక్

**ఇస్లామాబాద్ :** పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న చర్యలు, నిర్ణయాలపై పాకిస్తాన్ గురువారం స్పందించింది. ప్రతిగా పలు చర్యలను ప్రకటించింది. భారత్‌కి చెందిన విమానాలేవీ ప్రవేశించకుండా గగనతలానిన మూసివేస్తునట్లు తెలిపింది. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఓ) ఒక ప్రకటన జారీ చేసింది. భారత్‌తో గల వాణిజ్య, ద్వైపాక్షిక, గగనతల ఒప్పందాలన్నింటినీ నిలుపుచేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. అలాగే 1972 నాటి సిమ్లా ఒప్పందాన్ని కూడా నిలుపు చేసింది. భారత్‌తో గల వాఘా సరిహద్దును తక్షణమే మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మార్గం ద్వారా భారత్ నుండి వచ్చే రవాణా అంతా కూడా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. చట్టబద్ధమైన పత్రాలతో సరి



హద్దు దాటిన వారు ఏప్రిల్ 30లోగా వెనక్కి రావాలని గడువు విధించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం (ఎస్‌విఇఎస్) కింద భారతీయులకు జారీ చేసిన అన్ని వీసాలను రద్దు చేసింది. వాటి రద్దు తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించింది. 48 గంటల్లోగా వారు దేశం వీడాలని పేర్కొంది. అయితే సిక్కు యాత్రికుల వీసాలను మినహాయించింది. అలాగే దౌత్య సిబ్బందిని కూడా 30కి కుదించింది. భారత్ చర్యలపై సమీక్షించేందుకు గురువారం ఇస్లామాబాద్‌లో జరిగిన జాతీయ భద్రతా కమిటీ (ఎన్‌ఎస్‌సి) సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రక్షణ, విదేశాంగ, హోం మంత్రులు, జాతీయ భద్రతా సలహాదారు, త్రివిధ దళాల చీఫ్‌లు, ప్రభుత్వ, సైనిక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బుధవారం భారత ప్రభుత్వం ప్రకటించిన చర్యలను సమీక్షించింది. ఆ చర్యలను ఏకపక్షమైనవని, అన్యాయమైనవని, రాజకీయ దురుద్దేశపూరితమైనవని వ్యాఖ్యానించింది. అంతర్జాతీయ ఒప్పందాలను పట్టించుకోకుండా, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానాలను విస్మరించి భారత్ వ్యవహరించిన ఈ తీరు బాధ్యతారాహితంగా వుందని విమర్శించింది.

## పహల్గామ్ దాడికి అసోం ఎమ్మెల్యే సమర్థన

**వెంటనే అరెస్టు..దేశ ద్రోహం కేసు నమోదు**

**గువహతి :** అస్సోంలో ప్రతిపక్షం అయిన ఆలిండియా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్‌ను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఆయన పహల్గామ్ ఉగ్రదాడులను సమర్థిస్తూ ప్రకటన వెలువరించడం, ఉగ్రవాదులకు పాకిస్థాన్ మద్దతు ఇవ్వడాన్ని సమర్థించడం తీవ్ర అంశం అయింది. దేశ ద్రోహం అభియోగాల పరిధిలో ఆయనపై కేసు నమోదు చేసి , అరెస్టు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఓ వైపు ఇప్పటి దాడులలో పాకిస్థాన్ ప్రమేయంపై పెద్ద ఎత్తున విమర్శలు తలెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధి అయిన ఇస్లామ్ వ్యాఖ్యలు సంచలనానికి దారితీసింది. ఎమ్మెల్యే వ్యవహార శైలిని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వా శర్మ తప్పుపట్టారు. తమ పార్టీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని ఎఐయుడిఎఫ్ ఓ ప్రకటన వెలువరించింది.ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం అయి ఉంటాయి. పార్టీకి వీటికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాకిస్థాన్‌ను సమర్థించారు. ఈ విషయం ఇతరుల ద్వారా తన దృష్టికి వచ్చింది. వెంటనే తగు చర్యలకు ఆదేశించామని, తరువాత డిజిపి వచ్చి తనకు సదరు ఎమ్మెల్యే అరెస్టు సమాచారం ఇచ్చారని సిఎం మీడియాకు తెలిపారు.

# ట్రంప్ టారిఫ్‌లపై యుఎస్ కోర్టుకు 12 రాష్ట్రాలు



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధించిన టారిఫ్‌లను రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌లను నిలిపివేయాలని కోరుతూ 12కి పైగా రాష్ట్రాలు న్యూయార్క్‌లోని యుఎస్‌కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌ను ఆశ్రయించాయి. టారిఫ్‌లు చట్టవిరుద్ధమని, అమెరికా ఆర్థిక వ్యవస్థలో గందరగోళం సృష్టించాయని మండిపడ్డాయి. అమెరికా అధ్యక్షులు ట్రంప్ అమలు చేసిన విధానం చట్టబద్ధంగా అధికారాన్ని వినియోగించడానికి బదులుగా ఇష్టానుసారంగా వ్యవహరించినట్లుగా ఉందని దావాలో తెలిపాయి. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం ఆధారంగా తాను ఏకపక్షంగా సుంకాలు విధించవచ్చన్న ట్రంప్ వాదనను ఈ వ్యాజ్యం సవాలు చేసింది. సుంకాలు చట్టవిరుద్ధమని ప్రకటించాలని, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు వాటిని అమలు చేయకుండా నిరోధించాలని కోర్టును కోరాయి. ఒరెగాన్ , అరిజోనా, కొలరాడో, కనెక్టికట్, డెలావేర్, ఇల్లినాయిస్, మయినె, మిన్నెసోటా, నెవాడా, న్యూమెక్సికో, వెర్మొంటో, న్యూయార్క్ రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ టారిఫ్ పథకం పిచ్చిపట్టిన విధానం అని అరిజోనా అటార్నీ జనరల్ క్రిస్ మేయస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ఆర్థిక నిర్లక్ష్యమే కాకుండా చట్టవిరుద్ధమని అన్నారు. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, అత్యవసర పరిస్థితి విదేశాల నుండి అసాధారణమైన మరియు తీవ్రమైన ముప్పు ఎదురైనపుడు మాత్రమే అమెరికా అధ్యక్షులు అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టాన్ని అమలు చేయగలరని వాదించారు. టారిఫ్‌ల విధింపుతో అధ్యక్షులు రాజ్యాంగ క్రమాన్ని ఉల్లంఘించారని, ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థలో గందరగోళానికి దారితీసిందని పేర్కొన్నారు. గతవారం కాలిఫోర్నియాలోని యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టులో ట్రంప్ విధానాలపై డెమోక్రాట్ నేత, కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ దావా వేసిన సంగతి తెలిసిందే. దేశంలో అతిపెద్ద దిగుమతి దారుగా ఉన్న తన రాష్ట్రం బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోనుందని పేర్కొన్నారు.

# కార్తికేయ 'మెగా' కల నెరవేరబోతోందా ?



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో రూపొందబోయే భారీ ఎంటర్ టైనర్ త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కు వెళ్లనుంది. ఇటీవలే పూజా కార్యక్రమాలతో మెగా 157 లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. క్యాస్టింగ్ కు సంబంధించిన పనుల్లో అనిల్ బిజీగా ఉన్నాడు. విలన్ గా ఎవరిని తీసుకోవాలనే దాని మీద తర్జన భర్జనలు జరుగుతున్నాయట. ఆరెక్స్ 100 హీరో కార్తికేయని మంచి ఆప్షన్ గా భావిస్తున్నట్టు లేటెస్ట్ లీక్. గతంలో తను అజిత్ వలిమై, నాని గ్యాంగ్ లీడర్ లో ప్రతినాయకుడిగా మెప్పించాడు. కాకపోతే ఆ రెండూ పెద్ద స్థాయిలో బ్లాక్ బస్టర్లు కాలేదు కానీ కంటెంట్ పరంగా పేరు తీసుకొచ్చాయి. హీరోగా బాగా స్ట్రగుల్ అవుతున్న కార్తికేయకు సక్సెస్ రేట్ తక్కువగా ఉంది. ఇన్నేళ్ల కెరీర్ లో పట్టుమని అయిదు హిట్లు లేకపోవడం కెరీర్ మీద ప్రభావం చూపిస్తోంది. బెదురులంక 2012 ఓ మోస్తరుగా బాగానే ఆడినప్పటికీ పెద్ద బ్రేక్ అయితే దక్కలేదు. ఈ నేపథ్యంలో తాను విపరీతంగా అభిమానించే చిరంజీవి సినిమాలో భాగం అంటే క్షణమైనా ఆలోచించకపోవచ్చు. పైగా అనిల్ రావిపూడి విలన్లు భీకరంగా ఉండరు. కాస్త ఫన్ టచ్ కూడా ఉంటుంది. అజిత్ తో నటించడం ద్వారా ఒక కలను నెరవేర్చుకున్న కార్తికేయ ఇప్పుడు జీవిత లక్ష్యమైన మెగా మూవీలో చిరు పక్కన కనిపించడం నెరవేరితే అంతకన్నా ఏం కావాలి. ప్రస్తుతానికి ఇది లీక్ కాబట్టి అధికారిక ముద్ర వచ్చే దాకా ఫ్యాన్స్ వెయిట్ చేయాల్సి ఉంటుంది. విశ్వంభర ప్రమోషన్లు త్వరలోనే మొదలు పెట్టబోతున్న నేపథ్యంలో చిరంజీవి వాటికి అవసరమైన డేట్లు మినహాయించి అనిల్ రావిపూడికి నాన్ స్టాప్ గా రెండు నెలలు కాల్ షీట్స్ ఇస్తారని సమాచారం. హీరోయిన్ తదితర వివరాలకు సంబందించిన సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. 2026 సంక్రాంతి విడుదలని లాక్ చేసుకోవడంతో దానికి అనుగుణంగానే షెడ్యూల్స్ ఉండబోతున్నాయి. చిరంజీవి రా ఆఫీసర్ గా కనిపిస్తారని ప్రచారం జరుగుతోంది కానీ అది ఉత్తిదేనని యూనిట్ మాట. చూడాలి మరి కార్తికేయ న్యూస్ నిజమవుతుందో లేదో.



# రజినీ కోసం రాసిన స్టోరీని మార్చి

తమిళ స్టార్ హీరో సూర్యకు ఎంతో కీలకమైన సినిమా.. రెట్రో. కొన్నేళ్లుగా అతడికి విజయాలు లేవు. తన చివరి చిత్రం 'కంగువ' కెరీర్లోనే పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందని అనుకుంటే.. అతి పెద్ద డిజాస్టర్లలో ఒకటిగా నిలిచింది. దీంతో యువ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్ట్ చేసిన 'రెట్రో' మీద తన ఆశలన్నీ పెట్టుకున్నాడు సూర్య. ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీని టీజర్, ట్రైలర్ చూస్తే.. సూర్యకు పర్ఫెక్ట్ సినిమా అని, అతడికి కమ్ బ్యాక్ ఫిలిం అవుతుందనే అంచనాలు కలిగాయి. ఐతే ఈ కథ నిజానికి సూర్య కోసం రాసిందే కాదట. ఇంతకుముందు సూపర్ స్టార్ రజినీకాంత్‌తో 'పేట' మూవీ చేసిన కార్తీక్.. మళ్లీ ఆయన కోసమే రాసిన కథనే 'రెట్రో' అట. కానీ కొన్ని కారణాలతో ఈ సినిమాను ఆయనతో చేయలేకపోయానని.. సూర్యతో చేశానని.. కానీ ఆయన వచ్చాక చాలా మార్పులు జరిగాయని ఓ ఇంటర్వ్యూలో కార్తీక్ వెల్లడిరచాడు. రజినీ కోసం కథ రాసినపుడు అది పూర్తిగా యాక్షన్ ప్రధానంగా ఉందట. రజినీ వయసు దృష్ట్యా ఆయనకు లవ్ స్టోరీ, రొమాంటిక్ ట్రాక్ పెడితే బాగుండదని.. కాబట్టే యాక్షన్ కథగా దాన్ని తీర్చిదిద్దానని కార్తీక్ తెలిపాడు. ఐతే సూర్యతో ఈ కథ చేయాలి అనుకున్నాక.. యాక్షన్ డోస్ తగ్గించి ఇందులోకి ప్రేమకథను తీసుకొచ్చానని కార్తీక్ తెలిపాడు. ఈ కథను ముందు రజినీకి చెప్పావా అని సూర్య అడిగాడని.. ఔనని బదులిచ్చానని కార్తీక్ వెల్లడిరచాడు. 'రెట్రో' అందరూ అనుకుంటున్నట్లు గ్యాంగ్‌స్టర్ స్టోరీ కాదని అతను స్పష్టం చేశాడు. ఇందులో ప్రేమకథే ప్రధానమని.. దాని చుట్టూ మిగతా అంశాలను చేర్చానని.. ప్రేక్షకులు ఊహించని విధంగా ఈ కథ సాగుతుందని కార్తీక్ తెలిపాడు. సూర్య సరసన పూజా హెగ్డే కథానాయికగా నటించిన ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజ్ ఆస్థాన సంగీత దర్శకుడైన సంతోష్ నారాయణన్ మ్యూజిక్ చేశాడు. తమిళ, తెలుగు భాషల్లో ఒకేసారి ఈ చిత్రం విడుదల కానుంది.



# అనుష్క దర్శనం ఎప్పుడంటే..

మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సూపర్ హిట్ తర్వాత కనిపించకుండా పోయిన అనుష్క శెట్టి అనుకున్న ప్రకారం అన్నీ జరిగి ఉంటే ఈ ఏప్రిల్ లోనే ఘాటీతో పలకరించేది. అయితే పోస్ట్ ప్రొడక్షన్ లో జరుగుతున్న ఆలస్యం, పెండిరగ్ ఉన్న ప్యాచ్ వర్క్ వల్ల ఇంకా కొత్త డేట్ నిర్ణయించుకోలేదు. మరి ఎప్పుడు విడుదలనేది దర్శకుడు క్రిష్, నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ ఎక్కడా చెప్పడం లేదు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం అనుష్క మొత్తం రెండు సినిమాల్లో దర్శనమివ్వనుంది. ఘాటీ తర్వాత మలయాళంలో చేసిన విజువల్ గ్రాండియర్ కథనర్ పార్ట్ 1 ఇదే ఏడాది ప్యాన్ ఇండియా భాషల్లో థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఇక్కడితో అయిపోలేదు. కథనర్ రెండు భాగాలుగా తీస్తున్నారు. 2026లో సీక్వెల్ వస్తుంది. తొమ్మిదో శతాబ్దానికి చెందిన కడమత్తాత్తు కథనర్ అనే క్రైస్తవ పూజారి కథ ఆధారంగా భారీ బడ్జెట్ తో ఇది రూపొందుతోంది. కాళీయన్ కట్టు నీలిగా అనుష్కకు చాలా ప్రాధాన్యం ఉన్న పాత్ర దక్కింది. ఇదిలా ఉండగా భాగమతి 2 చేయాలనే ప్లానింగ్ లో యువి సంస్థ ఉంది. కాకపోతే స్వీటీ డేట్లు ఎంత వరకు అందుబాటులో ఉంటాయనే దాన్ని బట్టి నిర్ణయం తీసుకోబోతోంది. ఇవి కాకుండా తెలుగులో ఒకటి, తమిళంలో మరొక సినిమాకు అనుష్క సానుకూలంగా స్పందించినట్టు వార్తలు ఉన్న నేపథ్యంలో ఇంకా కన్ఫర్మేషన్ రావాల్సి ఉంది. ఇదంతా ఎలా ఉన్నా అనుష్క ఇంత గ్యాప్ తీసుకోవడం అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. స్పీడ్ పెంచాలనేది వాళ్ళ డిమాండ్. అన్నట్టు ప్రభాస్ తో ఆమె మరోసారి జోడి కట్టొచ్చని, హోంబాలే సంస్థతో డార్లింగ్ చేసుకున్న మూడు ప్రాజెక్టుల్లో ఒకదానికి స్వీటీనే హీరోయిననే ప్రచారం జరుగుతోంది కానీ అనౌన్స్ మెంట్ వచ్చే దాకా నమ్మే అవకాశం లేని గాసిప్ ఇది. సినిమాల సంగతి పక్కనపెడితే త్వరలో అనుష్క పెళ్లి జరగాలని కోరుకుంటున్న ఫ్యాన్స్ అభిమతం ఎప్పుడు తీరుతుందో అంతు చిక్కడం లేదు. పుకార్ల వలయంలో వార్తలు చక్కర్లు కొట్టడం మినహాయించి నిజంగా మిసెస్ అనుష్క ఎప్పుడవుతుందో వేచి చూడాలి.



# ముహూర్తానికి వచ్చి.. హీరోయిన్‌గా ఫిక్స్ చేసి..

టాలీవుడ్లో కొత్త వాళ్లను బాగా ఎంకరేజ్ చేసే వాళ్ళలో నాని ఒకడు. అతను ఎక్కువగా కొత్త, అప్‌కమింగ్ డైరెక్టర్లతోనే సినిమాలు చేస్తుంటాడు. హీరోయిన్లు, మిగతా ఆర్టిస్టులు, టెక్నీషియన్లను కూడా కొత్త వాళ్లనే పరిచయం చేస్తుంటాడు. అతను హీరోయిన్లను రిపీట్ చేయడం తక్కువ. నాని కొత్త చిత్రం 'హిట్ 3'లో కన్నడ అమ్మాయి, కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. ఆమెతో నాని జత కట్టడం ఇదే తొలిసారి. శ్రీనిధిని 'హిట్ 3'కి ఎంపిక చేసింది దర్శకుడు శైలేష్ కొలను కాదట. నానినే స్వయంగా ఆమెకు ఛాన్స్ ఇచ్చాడట. అది అనుకోకుండా జరిగిందని స్వయంగా హీరోయిన్ శ్రీనిధినే ఓ ఇంటర్వ్యూలో వెల్లడిరచింది. తాను తెలుగులో కథానాయికగా నటించిన తొలి చిత్రం 'తెలుసు కదా' ముహూర్త వేడుకకు వచ్చిన నాని.. తనకు ఛాన్స్ ఇచ్చినట్లు శ్రీనిధి తెలిపింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతున్న సినిమా 'తెలుసు కదా'. ఇందులో శ్రీనిధితో పాటు రాశి ఖన్నా కూడా కథానాయికగా నటిస్తోంది. నీరజకు నాని క్లోజ్ ఫ్రెండ్ కావడంతో ఆమె దర్శకురాలిగా పరిచయం అవుతున్న చిత్రం ముహూర్త వేడుకకు నాని ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఆ సందర్భంగా శ్రీనిధిని చూసి, మాట్లాడిన నాని.. తన పక్కన ఆమె మంచి పెయిర్ అవుతుందని భావించాడట. తర్వాత 'హిట్ 3' మొదలు కాగానే ఆమెకే తన పక్కన హీరోయిన్‌గా ఛాన్స్ ఇచ్చాడట. ఇలా అనుకోకుండా తాను 'హిట్ 3'లో భాగం అయ్యానని శ్రీనిధి చెప్పింది. విశేషం ఏంటంటే.. నాని ఏ సినిమా ముహూర్త వేడుకకు వెళ్లి శ్రీనిధిని తన చిత్రంలోకి తీసుకున్నాడో ఆ సినిమా ఇంకా విడుదలకు సిద్ధం కాలేదు. కానీ 'హిట్ 3' ఈ లోపే పూర్తయి ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది. మరి 'హిట్ 3' శ్రీనిధికి తెలుగులో ఎలాంటి ఆరంభాన్నిస్తుందో చూడాలి. ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే.


# ఆ సినిమాపై నిషేధం



పాకిస్థానీ నటుడు ఫవాద్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం ఆబిర్ గులాల్‌పై నిషేధం ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఈ నిషేధానికి ప్రధాన కారణం, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి' అని పేర్కొన్నారు. ఫవాద్ ఖాన్ గతంలో ఖూబ్సూరత్ (2014), కపూర్ అండ్ సన్స్ (2016), ఏ దిల్ హై ముష్కిల్ (2016) వంటి బాలీవుడ్ చిత్రాల్లో నటించి భారత ప్రేక్షకుల్లో ప్రజాదరణ పొందారు. 2016లో 'ఏ దిల్ హై ముష్కిల్' చిత్రం విడుదల సమయంలో కూడా ఈ వివాదం రేగింది. సినిమా ఓనర్స్ అండ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ చిత్రాన్ని మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, గోవాలోని సింగిల్-స్క్రీన్ థియేటర్లలో ప్రదర్శించకూడదని నిర్ణయించింది. అప్పుడు జరిగిన ఉరి దాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు దిగజారడం దానికి కారణం. 2023లో బొంబాయి హైకోర్టు పాకిస్థానీ కళాకారులపై నిషేధాన్ని అధికారికంగా విధించేందుకు దాఖలైన పిటిషన్‌ను తిరస్కరించింది, సాంస్కృతిక సామరస్యం, శాంతిని ప్రోత్సహించడం ముఖ్యమని తీర్పులో పేర్కొంది.

# సీతని మిస్ చేసుకున్న హిట్ 3 భామ

ప్రతి అన్నం మెతుకు మీద తినేవాడి పేరు రాసి ఉంటుందని పెద్దలు ఊరికే అనలేదు. ఇది సినిమా పరిశ్రమకు కూడా వర్తిస్తుంది. బాలీవుడ్ చరిత్రలోనే బిగ్గెస్ట్ గ్రాండియర్ గా తెరకెక్కుతున్న రామాయణలో సీతగా సాయిపల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పాత్ర కోసం కెజిఎఫ్, హిట్ 3 భామ శ్రీనిధి శెట్టి కూడా ఆడిషన్ కు వెళ్ళింది. రెండు మూడు సీన్లను ప్రాక్టీస్ చేసి మరీ అందులో పాల్గొంది. తనతో పాటు అలియా భట్ ని సైతం పరిశీలించారు. కానీ చివరికది సాయిపల్లవిని వరించింది. అందం కన్నా పెర్ఫార్మన్స్ డిమాండ్ చేసే క్యారెక్టర్ కావడంతో దర్శకుడు నితేశ్ తివారి తెలివైన నిర్ణయం తీసుకున్నారు.ఇదంతా కెజిఎఫ్ 2 విడుదల టైంలో జరిగింది. రావణుడిగా యష్ చేయొచ్చనే విషయం శ్రీనిధికి అప్పుడే తెలిసింది. ఒకవేళ రామాయణ కనక తనను వరిస్తే కెజిఎఫ్ జంట ఇప్పుడు శత్రువుల్లా నటించాల్సి వస్తుందని ఊహించుకుని ఆనందపడిరది. కానీ బ్యాడ్ లక్ అవకాశం వేరొకరికి వెళ్ళిపోయింది. ఇదంతా ఒక హిందీ ఇంటర్వ్యూలో శ్రీనిధి చెప్పింది. ఇండస్ట్రీ హిట్ కొట్టిన కెజిఎఫ్ తర్వాత శ్రీనిధి శెట్టి కెరీర్ ఆశించినంత వేగంగా వెళ్లడం లేదు. నానితో జట్టు కట్టిన హిట్ 3 ది థర్డ్ కేస్ తో పాటు సిద్దు జొన్నలగడ్డ తెలుసు కదా పెద్ద బ్రేక్ ఇస్తుందనే నమ్మకంతో ఉంది. దానికి తగ్గట్టే ప్రమోషన్లలో హుషారుగా పాల్గొంటోంది. నానితో పాటే ఉంటూ ముంబై నుంచి కోచి దాకా పబ్లిసిటీలో భాగమవుతున్న శ్రీనిధి శెట్టికి హిట్ 3 సక్సెస్ కావడం చాలా కీలకం. అమ్మడి హుషారు చూస్తుంటే ప్రాధాన్యం బాగానే ఇచ్చినట్టు ఉన్నారు.



# పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన ప్రకాష్‌రాజ్




పహల్గాం దాడిని ఖండిస్తున్నామని, రక్తం మరిగిపోతుందని సినీనటుడు ప్రకాష్‌రాజ్ పేర్కొన్నారు. ఈ ఘటనతో ప్రతి కాశ్మీరీ గుండె ముక్కలైందని, మాటలు రావడం లేదన్నారు. కాశ్మీరీలు మౌనం వీడాల్సిన సమయమిదని, ఈ క్రూరమైన చర్యను ఖండిరచాల్సిందేనని ఎక్స్‌లో గురువారం పేర్కొన్నారు'' ఈ అనాగరిక దాడి అమాయకులపై జరిగిన దాడి మాత్రమే కాదు, కాశ్మీర్‌పై దాడి. శతాబ్దాల సంప్రదాయాలకు జరిగిన అవమానం. మన విశ్వాసాన్ని దెబ్బతీసేలా దుష్ట ప్రయోజనాల కోసం చేసిన దారుణచర్య. ఈ దుశ్చర్యకు మా రక్తం మరిగిపోతోంది. ఇలాంటివి జరిగిన ప్రతిసారీ, చేయని పనికి అవమాన భారాన్ని మోయాల్సి వస్తోంది. ఈ విషయంలో మరోసారి నిస్సందేహంగా చెబుతున్నా. దీనిని అస్సలు క్షమించం.. ఇది నిజంగా భయంకరమైన చర్య. అంతకుమించి పిరికిపంద చర్య. మన ఇంటికి వచ్చిన అతిథులపై జరిగిన ఈ క్రూర చర్యకు నిజంగా సిగ్గుపడుతున్నాం. దయచేసి మమ్మల్ని ఈ దృష్టి నుండి మాత్రం చూడొద్దని వేడుకుంటున్నా. ఇది నిజమైన కాశ్మీరీలు చేసింది కాదు.మా తల్లిదండ్రులు హంతకులను పెంచి పోషించలేదు. ఇది సిగ్గుపడాల్సిన అంశం. మీరు ఏం ఆశించి ఇటువంటి దారుణ హింసకు పాల్పడ్డారో తెలియదు. మీ చర్య కొన్ని కుటుంబాలను నాశనం చేసింది. పిల్లలను అనాథలుగా మార్చింది. కాశ్మీర్ ఆట స్థలం కాదు. యుద్ధం క్షేత్రం అంతకన్నా కాదు. అతిథులకు స్వాగతం పలికే ప్రదేశం. మీరు కశ్మీర్‌లో ప్రశాంతంగా ఉండటానికి వచ్చారు. కానీ, మేము మిమ్మల్ని కాపాడలేకపోయాం. అందుకు క్షమించమని అడుగుతున్నాం'' అని పోస్ట్‌లో పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# హైదరాబాద్ విజయం







ఐపీఎల్ 18 లో భాగంగా కీలక మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత హైదరాబాద్ బౌలర్లు విజృంభించడంతో సీఎస్కే 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో డేవాల్డ్ బ్రెవిస్ (42) టాప్ స్కోరర్. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇషాన్ కిషన్ (44: 34 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్స్), కమిందు మెండిస్ (32*: 22 బంతుల్లో 3 ఫోర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (19*: 13 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ 2, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ తీశారు.

చెపాక్‌లో చెన్నైపై హైదరాబాద్ నెగ్గడం ఇదే తొలిసారి. ఈ విజయంతో హైదరాబాద్ తన ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా నిలుపుకుంది. హైదరాబాద్‌కు ఇది మూడో విజయం. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఎస్ఆర్‌హెచ్ మిగతా అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. మరోవైపు చెన్నైకిది ఏడో ఓటమి. 9 మ్యాచ్‌ల్లో ఆజట్టు ఏడింట్లో ఓడింది. మిగతా అన్ని మ్యాచ్‌ల్లో గెలిచినా ఆ జట్టుకు ప్లే ఆఫ్స్ అవకాశాలు నామమాత్రమే. దీంతో సీఎస్కే దాదాపు టోర్నీ నుంచి నిష్క్రమించినట్లే.

**రాణించిన ఇషాన్, మెండిస్..**

155 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ తొలి ఓవర్ రెండో బంతికి తొలి వికెట్ కోల్పోయింది. ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో ఆయుశ్ మాత్రేకు క్యాచ్ ఇచ్చి అభిషేక్ శర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. అయితే ఖలీల్ వేసిన మూడో ఓవర్లో ఇషాన్ కిషన్ రెండు ఫోర్లు బాదాడు. ఆతర్వాతి ఓవర్లో ట్రావిస్‌హెడ్ రెండు బౌండరీలు కొట్టాడు. ఆరో ఓవర్లో అన్షుల్ బౌలింగ్‌లో హెడ్ (19: 16 బంతుల్లో 4 ఫోర్లు) బౌల్డ్ అయ్యాడు. సామ్ కరన్ వేసిన ఎనిమిదో ఓవర్లో క్లాసెన్, ఇషాన్ చెరో ఫోర్ బాదారు. ఆ తర్వాతి ఓవర్లో క్లాసెన్ (7) ఔటయ్యాడు. జడేజా బౌలింగ్‌లో హుడాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో అనికేత్‌తో జట్టుకట్టిన ఇషాన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. పదో ఓవర్లో ఇషాన్, అనికేత్ వర్మ (19 : 19 బంతుల్లో రెండు సిక్స్‌లు) ఒక ఫోర్, సిక్స్ బాదడంతో సగం ఇన్నింగ్స్‌పూర్తయ్యే సరికి హైదరాబాద్ 69/3 పరుగులతో నిలిచింది. నాలుగో వికెట్‌కు ఈ జోడీని నూర్ అహ్మద్ విడదీశాడు. 12వ ఓవర్‌లో ఇషాన్‌ను, 14వ ఓవర్లో అనికేత్‌ను నూర్ అహ్మద్ ఔట్ చేశాడు. దీంతో చెన్నై శిబిరంలో విజయంపై ఆశలు చెలరేగాయి. అయితే కమిందు మెండిస్, నితీశ్ కుమార్ రెడ్డి ఆ అవకాశం ఇవ్వలేదు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు.

**చెలరేగిన హైదరాబాద్ బౌలర్లు..**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కేకు ఇన్నింగ్స్ తొలి బంతికే షాక్ తగిలింది. షమీ బౌలింగ్‌లో షేక్ రషీద్ అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చి డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఆయుశ్ మాత్రే (30: 19 బంతుల్లో 6 ఫోర్లు) దూకుడుగా ఆడాడు. ఎడాపెడా ఫోర్లు బాదాడు. నాలుగో ఓవర్లో హర్షల్ పటేల్ బౌలింగ్‌లో సామ్ కరన్ (9) అనికేత్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. స్వల్పతేడాతో అయుశ్ మాత్రేను కమిన్స్ ఔట్ చేశాడు. దీంతో 47 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి చెన్నై కష్టాల్లో పడింది. ఈ క్రమంలో జడేజా (21)తో కలిసి బ్రెవిస్ (42: 25 బంతుల్లో ఒక ఫోర్, నాలుగు సిక్స్‌లు) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 74 పరుగుల వద్ద జడేజా ఔటైనప్పటికీ బ్రెవిస్ సిక్స్‌లతో ఇన్నింగ్స్‌కు ఊపుతెచ్చాడు. అయితే హర్షల్‌పటేల్ బౌలింగ్‌లో కమిందు మెండిస్ అద్భుతంగా క్యాచ్ పట్టడంతో బ్రెవిస్ వెనుదిరిగాడు. దీంతో సీఎస్కే 114 పరుగుల వద్ద ఐదో వికెట్ కోల్పోయింది. అనంతరం హైదరాబాద్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీశారు. దీంతో 19.5 ఓవర్లలో చెన్నై ఆలౌట్ అయింది. దీపక్ హుడా (22), శివమ్ దూబె (12), ధోనీ (6) భారీ స్కోర్ చేయలేకపోయారు.

## పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్ ఆడబోము

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులోనూ పాకిస్తాన్ క్రికెట్ జట్టుతో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడబోమని ప్రకటించింది. పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో బిసిసిఐ గురువారం కీలక ప్రకటన విడుదల చేసింది. బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడే అంశం గురించి సమీప భవిష్యత్తులో కనీసం చర్చ కూడా ఉండదు. అయితే, ఐసిసి ఈవెంట్లలో మాత్రం నిబంధనలకు అనుగుణంగా పాకిస్తాన్‌తో భారత్ మ్యాచ్‌లు ఆడుతుంది'' అని తెలిపారు. ఇక దేవజిత్ సైకియా స్పందిస్తూ.. బిసిసిఐ తరఫున ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఐపిఎల్ 2025లో భాగంగా బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌ముంబయి ఇండియన్స్ మధ్య మ్యాచ్ సందర్భంగా బీసీసీఐ బాధితులకు నివాళి అర్పించింది.



## అరుదైన రికార్డులో చేరనున్న చెన్నై సారథి..

ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో అత్యుత్తమ ఆటగాళ్లు ఉన్నారు. ప్రస్తుత చెన్నై కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్‌లో పాల్గొన్న అతి పెద్ద వయస్సు గల ఆటగాడిగా నిలిచాడు. ఎంఎస్ ధోని కెప్టెన్సీలో చెన్నై 5 సార్లు ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. 2024 సీజన్‌కు ముందు ఎంఎస్ ధోని చెన్నై కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. నేడు చెపాక్‌లో ఐపీఎల్ సీజన్ 18 వ సీజన్‌లో భాగంగా 43వ మ్యాచ్ జరగనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తపలడనుంది. ప్రస్తుత చెన్నై కెప్టెన్ ధోని సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే టీ20లో భారీ చరిత్రను సృష్టించనున్నాడు. ధోని నేడు తన 400వ టీ20 మ్యాచ్ ఆడనున్నాడు. ధోని టీ20 కెరీర్ గురించి మాట్లాడితే, 399 మ్యాచ్‌ల్లో 350 ఇన్నింగ్స్‌ల్లో 7566 పరుగులు చేశాడు. ఈ పరుగులు 38.02 సగటు, 135.90 స్ట్రైక్ రేట్‌తో సాధించాడు. ఇందులో 28 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. ధోని మొత్తం 98 3అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను 126.13 స్ట్రైక్ రేట్‌తో 1617 పరుగులు చేశాడు. ఇందులో 2 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ధోని ఐపీఎల్‌లో 272 మ్యాచ్‌లు ఆడాడు. 137.87 స్ట్రైక్ రేట్‌తో 5377 పరుగులు చేశాడు. ఇక దేశీయ క్రికెట్‌లో జారండ్ తరపున మొత్తం 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఛాంపియన్స్ లీగ్‌లో చెన్నై తరపున 449 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో 400 మ్యాచ్‌లు ఆడిన నాలుగో భారత ఆటగాడిగా ధోనీ నిలిచాడు. దీనికి ముందు, రోహిత్ 456 మ్యాచ్‌లు ఆడి 12058 పరుగులు చేశాడు. దీంతో టీ20లో అత్యధికంగా ఆడిన భారత ఆటగాడిగా నిలిచాడు. 412 మ్యాచ్‌ల్లో 7537 పరుగులు చేసిన దినేష్ కార్తీక్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 412 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ 408 మ్యాచ్‌ల్లో 13278 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ చెన్నై, హైదరాబాద్ జట్లకు డూ ఆర్ డై పరిస్థితిలా మారింది. ఐపీఎల్ 2025 సీజన్ రెండు జట్లకు షాక్ లాంటిదే. 8 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో చెన్నై పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. హైదరాబాద్ తొమ్మిదవ స్థానంలో ఉంది. ఇప్పుడు రెండు జట్లు సీజన్‌లోని మిగిలిన భాగంలో తిరిగి పునరాగమనం చేయాలని ఆసక్తిగా ఉన్నాయి.

### పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని స్ట్రాంగ్ వార్నింగ్‌ను

## అభినందించిన పాక్ మాజీ క్రికెటర్



పహల్గాం ఉగ్రదాడిపై పాక్ ఉగ్రవాదులకు, అక్కడ వారికి మద్దతు తెలిపిన వారికి ప్రధాని మోడీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చరికలపై పాక్ మాజీ క్రికెటర్ స్పందించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీని అభినందిస్తున్నానంటూ పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా తాజాగా 'ఎక్స్' వేదికగా సంచలన ప్రకటన చేశారు. ప్రధాని మోడీ ఇంగ్లీష్‌లో ప్రసంగిస్తూ హెచ్చరికలు చేయడంపై దానిష్ ప్రశంసలు కురిపించారు. గాజాలో మాదిరిగానే దక్షిణాసియాలో కూడా ఉగ్రవాద ముగింపునకు ఇది నాంది అని ఆశిస్తున్నట్లు దానిష్ ట్వీట్ చేశారు. అదేవిధంగా ప్రధాని మోడీ ఇంగ్లీష్‌లో ఉగ్రవాదులకు వార్నింగ్ ఇస్తున్న వీడియోను షేర్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో భారత్ నెటిజన్లు డానిష్‌ను అభినందిస్తున్నారు. మరోవైపు పాకిస్తాన్ నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. డానిష్ కనేరియా మ్యాచ్ ఫిక్సర్ అని పాక్ నెటిజన్లు అతనిపై మండిపడుతున్నారు. దేశద్రోహి అంటూ పాక్ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

అందులో ఓ కామెంట్‌పై డానిష్ కనేరియా స్పందించారు. డానిష్, నువ్వు ఇక్కడి చాలా మంది భారతీయుల కంటే ఎక్కువగా భారత పౌరుడిగా ప్రవర్తిస్తున్నావని ఓ నెటిజన్ కామెంట్ పెట్టారు. ఇందుకు దానిష్ స్పందిస్తూ.. 'నేను ఒక హిందువు, గర్వంతో చెప్పుకునే హిందువును. ఒక హిందువుగా, నేను జన్మించిన దేశానికి సేవ చేశాను, ఆ దేశం తరఫున ఆడాను, ఎందుకంటే హిందువులు ఎక్కడ జీవించినా తమ దేశానికి నిబద్ధత కలిగి ఉంటారు. పాకిస్తాన్ ప్రజలు నాకు ప్రేమను చూపించారు. కానీ ఇక్కడి పాలకులు పాకిస్తాన్ విభజన సమయం నుంచి నా హిందూ సోదర సోదరీమణులతో ఎలా ప్రవర్తించారో అలాగే వ్యవహరించారు.

# క్యాచ్‌లు వదిలేశావ్..



ప్రస్తుతానికి రాజస్థాన్ రాయల్స్ జట్టు ప్లే ఆఫ్స్ నుంచి దూరంగా సాగుతోంది. ఆ జట్టుకు ఏదీ కలసి రావడం లేదు. మొదటిది, ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్ గాయం కారణంగా ఆడటం లేదు. అదే సమయంలో, జట్టును నడిపించే సారథి క్యాచ్‌లు వదులుకోవడం ద్వారా అవాంఛనీయ రికార్డులు సృష్టించడంలో బిజీగా ఉన్నాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌కు ముందు, ఆ జట్టు 8 మ్యాచ్‌ల్లో 2 మాత్రమే గెలిచింది. పాయింట్ల పట్టికలో రాజస్థాన్ జట్టు 8వ స్థానంలో ఉంది. గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ సంజు శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్ జట్టుకు దూరంగా ఉన్నాడు. ఇటువంటి పరిస్థితిలో, రియాన్ పరాగ్ జట్టును నడిపిస్తున్నాడు. కానీ, ఈ ఆటగాడు తన ప్రదర్శనతో తన సహచరుల మనోధైర్యాన్ని తగ్గిస్తున్నాడు. ఈ సీజన్‌లో రియాన్ పరాగ్ చాలా సందర్భాల్లో క్యాచ్‌లను వదిలేశాడు. ఇది జట్టుకు చాలా హానికరమని నిరూపితమైంది. ఈ సీజన్‌లో రియాన్ పరాగ్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ అతను ఇంకా తనను తాను నిరూపించుకోలేకపోయాడంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఫ్యాన్స్ కూడా రూ. 14 కోట్లు దక్కించుకుని జాల్సాలు చేస్తున్నావ్ భయ్యా అంటూ ట్రోల్స్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీతో జరిగిన 42వ మ్యాచ్‌లో, రియాన్ పరాగ్ మర్చిపోలేని తప్పు చేశాడు. ఆర్‌సీబీ ఇన్నింగ్స్ సమయంలో రాజస్థాన్ రాయల్స్ ఫాస్ట్ బౌలర్ ఫజల్హాక్ ఫరూఖీ రెండవ ఓవర్ వేయడానికి వచ్చాడు. ఈ ఓవర్ రెండో బంతికి ఫరూఖీ ఫుల్ టాస్ వేశాడు. ఆర్‌సీబీ ఓపెనర్ ఫిల్ సాల్ట్ షాట్ ఆడటానికి వెళ్ళాడు. కానీ, బంతి మిడ్‌ఆఫ్ వైపు వెళ్లింది. అక్కడే ఉన్న రియాన్ పరాగ్ క్యాచ్ తీసుకోవడానికి ప్రయత్నించాడు. కానీ, బంతి అతని చేతిలోంచి జారిపోయింది. ఆ సమయంలో సాల్ట్ 1 పరుగుతో ఉన్నాడు. ఆ తరువాత, సాల్ట్ 23 బంతుల్లో 4 ఫోర్ల సహాయంతో 26 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే, విరాట్ కోహ్లీతో కలిసి 40 బంతుల్లో 61 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in